www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 27 మే 2025
సంపుటి :07 సంచిక : 01 , పేజీలు : 12 వెల:రూ.5/-



రైతులకు సంబంధించిన జొన్నలు డబ్బులు త్వరితగతిన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, అలాగే వాన కాలం పంటల పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు సైతం వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ లోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి వినతి పత్రం అందజేసిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్ వెలుతురు మే 26:

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతోనో సరి
- భారత విభజన తరువాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు








**గాంధీనగర్,మే26( వెలుతురు):** భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ. 24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ




కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-

## ఆర్మూర్, కూసుమంచి ఎస్ ఆర్ వో కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం

- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మే 26:** అవినీతిరహితంగా , పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం

## త్వరలోనే పిసిసి కార్యవర్గ కూర్పు

- మంత్రివర్గ విస్తరణకుకూడా రాహుల్ ఓకే
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



**న్యూఢిల్లీ,మే26( వెలుతురు):** ఒకటెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని

## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

ఐదురోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌కు రాక



## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మే26( వెలుతురు):** కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి

## కెసిఆర్ ఎవ్వరినీ సరిగా నమ్మరు

- నమ్మిన వారినీ ఎక్కువ కాలం ఉండనీయరు
- కవిత విషయంలో ఎక్కడో తేడా వచ్చింది: ఈటెల



**హైదరాబాద్,మే26( వెలుతురు):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. గులాబీ పార్టీలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

- కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య




**న్యూఢిల్లీ, మే26 (వెలుతురు):** దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. దిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసులపరంగా కేరళ

## ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

- ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న పదేపదే ఎన్నికలు
- వన్ నేషన్-వన్ ఎలక్షన్ సెమినార్‌లో పవన్ కళ్యాణ్



**చెన్నై, మే26( వెలుతురు):** ఒకేదేశం ఒకే ఎన్నిక అవసరమని, దేశ ప్రగతికి అది ఎంతగానో దోహద పడుతుందని జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడడమే గాకుండా, భారీగా ప్రజాధనం వృధా అవుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో జరిగిన 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అనే

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

- ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం
- గద్వాల నుంచి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కెటిఆర్

**హైదరాబాద్, మే26( వెలుతురు):** తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా




## సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం

- త్వరలో సమగ్ర విధానంతో ముందుకు వస్తాం
- పరిశ్రమ అభివృద్ధి కోసం అనేక చర్యలు
- చిన్న థియేటర్లను రక్షించుకోవాల్సి ఉంది
- పరిశ్రమ పెద్దలతో చర్చించడానికి సిద్ధం
- మీడియా సమావేశంలోమంత్రి కందుల దుర్గేశ్



**రాజమహేంద్రవరం,మే26( వెలుతురు):** అగ్ర కథానాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు'మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రశ్నించారు. 'మాకు ప్రభుత్వంతో సంబంధం లేదు. మా నిర్ణయాలు మేము తీసుకుంటాం' అంటున్న కొందరు, దానిని రాజకీయ లబ్ధి

# నేటినుంచి టిడిపి మహానాడు

- భారీగా ఏర్పాట్లు చేసిన తమ్ముళ్లు
- పసుపుమయంగా మారిన కడప నగరం
- తరలివచ్చిన మంత్రులు...నాయకులు
- సభా ప్రాంగణంలో పారపట్టిన మంత్రి నిమ్మల
- సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి సవిత
- మూడ్రోజుల పండగ కోసం నేడు చంద్రబాబు రాక




**కడప,మే26( వెలుతురు):** మాజీ సిఎం వైఎస్ జగన్ ఇలాఖాలో టిడిపి మహానాడుకు అంతా సిద్ధం అయ్యింది. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి, అధికారం వచ్చిన తరవాత జరుగుతున్న తొలి మహానాడు కావడంతో శ్రేణులు మంచి ఊపులో ఉన్నారు. వాతావరణం కూడా చల్లబడడం కలసివచ్చే అంశం.మహానాడు మే ఎండల్లో జరగడంతో ఉక్కపోతలు ఉండేవి. ముందే రుతుపవనాలు రావడంతో ఇప్పటికే వాతవారణం చల్లబడింది. దీంతో కడపలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27, 28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లకు ఆ పార్టీ శ్రీకారం పలికింది. తొలిరోజు జరిగే ప్రతినిధుల సభ జరుగనుంది. మహానాడు సమీపిస్తుండటంతో కడపలో పసుపు పండగ వాతావరణం నెలకొంది. నగరాన్ని పసుపుమయం చేసే ప్రయత్నాల్లో స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లతోపాటు పాత బైపాస్ రోడ్డు ప్రాంతాలను తోరణాలు,

వెలుతురు

(మొదటి పేజీ తరువాయి..)

## ఆర్మూర్, కూసుమంచి ఎస్ ఆర్ వో కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం

కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్–ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్–ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపధ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

## త్వరలోనే పిసిసి కార్యవర్గ కూర్పు

కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు– తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ– అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు–ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ– ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

## కెసిఆర్ ఎవ్వరినీ సరిగా నమ్మరు

వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఒకరిపై నెగటివ్ అభిప్రాయం పెంచుకుంటే ఇక ఆయనను ఒప్పించటం అసాధ్యమని అన్నారు. కవిత విషయం లోనూ ఇదే జరిగింది అని భావిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తనకు తాను చక్రవర్తిలా భావిస్తారు. ఆయనను ఎవరు ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. ఆయన మాటే శాసనం, అని ఈటల వ్యాఖ్యానించారు. 20 ఏళ్ల పాటు కేసీఆర్‌తో పనిచేసిన అనుభవంతో మాట్లాడుతూ, అయన పక్కన ఉండటం అంటే పూర్తిగా ఆయన్ని అనుసరించాల్సిందే. ఆయన్ను విమర్శించినవారిని ఆయన సహించరు. అతని పాలన రాచరికపు ధోరణిలో సాగుతుందని ఆరోపించారు. కేసీఆర్ నమ్మినవారినే అవసరమైనప్పుడు వాడుకుని తరువాత వదిలేస్తారని, ఇదే ఆయన రాజకీయం కుదించడానికి కారణమైందన్నారు. కవిత విషయంలో కుటుంబంలో ఏదో తేడా వచ్చి ఉండొచ్చని, మళ్లీ కలవడానికి అవకాశం లేదని ఈటల స్పష్టం చేశారు. ఈటల తనను కేసీఆర్ ఎందుకు దూరం చేసుకున్నారన్న అంశంపై మాట్లాడుతూ, ఎవరో చెప్పిన మాటలపై నమ్మకంతోనే ఆయన నన్ను పక్కన పెట్టారు. ఇదే విధంగా హరీశ్ రావుతోనూ 2016 నుంచే ఇబ్బందులు నడుస్తున్నాయని అన్నారు. హరీశ్ రావు బీజేపీతో టచ్‌లో ఉన్నారని వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, అయన మాతో టచ్‌లో లేరని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కెసిఆర్ అన్నారు

అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు– చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు–ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీ–వల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు– చైనాలోనూ కొవిడ్–19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్‌ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీ–వల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు–న్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు– ఇటీ–వల ఇండియన్ సార్స్–కోవ్–2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

(మొదటి పేజీ తరువాయి..)

అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్–దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ‘దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు–, ’మేక్ ఇన్ ఇండియా’ కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు– చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్–అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ– పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

**హైదరాబాద్,మే26( వెలుతురు):**

హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెల్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు– నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు– మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు– , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్ట్రన్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.

## ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

(మొదటి పేజీ తరువాయి..)

సెమినార్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సెమినార్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తిరువల్లువర్, భారతియార్, ఎంజీఆర్ జీవించిన నేల తమిళనాడు.. తమిళనాడు సిద్ధుల భూమి. తమిళ దేవుడు మురుగన్ భూమి.. నేను తమిళనాడులో నివసించాను.. నేను చెన్నైలో పెరిగాను.. నేను తమిళనాడు వదిలి వెళ్ళిపోయినా, తమిళనాడు నన్ను వదిలి వెళ్ళలేదు అని అన్నారు. వేర్వేరు ఎన్నికలు నిర్వహించడం వల్ల భారత్ భారీ వ్యయాలను ఎదుర్కొంటోంది. ఎన్నికల కారణంగా, అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కావాల్సి వస్తుంది. ఒకే దేశం, ఒకే ఎన్నికతో దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది. ఒక దేశం, ఒక ఎన్నిక ఎన్నికల ఖర్చులను గణనీయంగా తగ్గించగలదని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి చాలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ప్రతిపక్ష పార్టీలు డబుల్ గేమ్ ఆడుతున్నాయి. కరుణానిధి ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను సమర్థించారు. కరుణానిధి జస్టిస్ ఫర్ ది హార్ట్‌లో ఒక దేశం, ఒక ఎన్నికల వ్యవస్థను సమర్థిస్తున్నట్లు– పేర్కొన్నారు. కరుణానిధి మద్దతు ఇచ్చిన ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను స్టాలిన్ వ్యతిరేకించడం వింతగా ఉందన్నారు. అత్తగారు పగలగొడితే, అది మట్టి కుండ.. ’కోడలు పగలగొడితే బంగారు కుండ’ అన్నట్లు–గా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు గెలిస్తే, వారు ఈవీఎంలకు మద్దతుగా మాట్లాడతారు. ప్రతిపక్ష పార్టీలు ఓడిపోతే, ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని గగ్గోలు పెడుతుంటారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తెలంగాణ మాజీ గవర్నర్, ’వన్ నేషన్–వన్ ఎలక్షన్ తమిళనాడు రాష్ట్ర కన్వీనర్ తమిళసై సౌందర రాజన్ నేతృత్వంలో ఈ సెమినార్ ఏర్పా–టైంది.

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

(మొదటి పేజీ తరువాయి..)

సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు– పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం

కోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. సోమవారం ఆయన రాజమహేంద్రవరంలో విలేకరుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ’సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైంది. త్వరలో సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన కొత్త పాలసీ తీసుకురాబోతున్నాం. సినిమా ఇండస్ట్రీ వారితో చర్చించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. సినిమా పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం ఎంతో సహకరిస్తోంది. ప్రస్తుతం సినిమా పరిశ్రమ, ఏపీ ప్రభుత్వం మధ్య నెలకొన్న పరిస్థితులపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హరి హర వీరమల్లు’ మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ విషయం ఎందుకు తెరపైకి వచ్చింది. ఆ టాపిక్ బయటకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని తెలియజేయాల్సింది కదా! ఏడాదిగా ఏపీ ప్రభుత్వం ఏనాడైనా మీ సినిమాలకు ఇబ్బంది కలిగించిందా? సినీ నిర్మాతలు విడివిడిగా వచ్చి అడిగినా.. టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. సమష్టిగా రండి. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించుకుందాం. అల్లు అరవింద్‌గారి వ్యాఖ్యలు సహేతుకంగా ఉన్నాయి. ప్రస్తుతానికి థియేటర్ల బంద్ లేదన్నారు కాబట్టి, సమస్య సమసిపోయినట్టేనని అనునారు. త్వరలో సమగ్ర విధానం తీసుకుని వస్తామని అన్నారు. భవిష్యత్తులో ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై కార్యాచరణ అవసరం. పరిశ్రమకు తొలి నుంచి గౌరవమిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పుడూ చలన చిత్రాభివృద్ధి జరగాలని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఆ రోజుల్లోనే ఆయనకున్న పరిచయాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి సినిమా విడుదలకు సదరు నిర్మాతలు నా దగ్గరకు వచ్చి టికెట్ రేట్లు పెంచాలని కోరుతున్నారు. ఏ చిత్రం అయినా బడ్జెట్‌ను చూసి ధరలు పెంచమని అభ్యర్థిస్తున్నారు. మేము సంబంధిత శాఖతో మాట్లాడి చెబుతున్నాం. అందరూ ఓ విషయం అర్థం చేసుకోవాలి. పరిశ్రమకు సంబంధించిన అంశాలు సినిమాటోగ్రఫీశాఖ పరిధిలో ఉన్నప్పటికీ థియేటర్లు, టికెట్ ధరల పెంపును హోంశాఖ ముఖ్య కార్యదర్శి చూస్తారు. సినిమా రంగానికి సహకారం అందించాలని డిప్యూటీ– సీఎం పవన్‌కల్యాణ్ చెబుతూనే ఉన్నారు. తగిన సూచనలు సైతం చేస్తున్నారు. వాటికి అనుగుణంగా టికెట్ ధరల పెంపు విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం. అయితే, పెంచిన రేట్లపై కొందరు కోర్టులో పిల్ దాఖలు చేస్తున్నారు. దీంతో ప్రతి సినిమాకు ప్రిన్సిపల్ సెక్రటరీ లేక సంబంధిత శాఖకు చెందిన అధికారులు కోర్టుకు వెళ్లి సమాధానం చెప్పాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రేట్ల పెంపును ఆమోదించడానికి ఇబ్బంది పడుతున్నా.. సినిమా పరిశ్రమకు సహకరించాలనే ఉద్దేశంతో ఏడాది కాలంగా అనుమతులు ఇస్తున్నాం. అయితే, కొంతమంది ’మా సమస్యలు మేమే పరిష్కరించుకుంటాం, బయట వారు ఎవరూ రావొద్దు’ అంటున్నారు. అది అహంకార పూరితంగా అనిపిస్తోంది. ఎవరి ప్రోద్బలంతో ఇలా అంటున్నారో తెలియదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అగ్ర హీరోలందరినీ పిలిచి ఏ విధంగా అవమానించిందో అందరం చూశాం. అప్పుడు మంత్రులుగా పనిచేసిన వారు ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు– మాట్లాడుతున్నారు. ’సినిమా అనేది వ్యాపారమని, దానికి సంబంధించిన నిర్ణయాలు వాళ్లే తీసుకుంటారు’ అని అంటున్నారు. అప్పుడు మీరు చేసిన నిర్వాకాలు ఏంటో అందరికీ తెలుసు. సినిమాకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ సహకారం ఏదో ఒక స్థాయిలో కచ్చితంగా ఉంటుంది. ఆ మాజీ మంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే.. అసలు మానవత్వం ఉందా?అనిపిస్తోంది. ఒక పోరాట యోధుడి కథతో రూపొందిన చిత్రం ’ఫ్లాప్ మూవీ’ అంటున్నారు. సినిమా విడుదల కాకముందే స్టేట్‌మెంట్ ఇచ్చారంటే.. ఆయన ఎంతమంది కుటుంబాలతో ఆడుకున్నాడో అర్థమవుతోంది. బాధ్యత కలిగిన మంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే మాటలేనా ఇవి? ఎదుటి వ్యక్తి చనిపోవాలని కోరుకోవడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నావా? అసలు నీకు మానవత్వం ఉందా? ఇలాంటి వారే ’జంతు సమాన.. మూర్ఖత్వానికి నమూనా..’ అని జంధ్యాలగారు ఎప్పుడో చెప్పారు. ప్రజలందరూ మీ చర్యలను గమనిస్తున్నారని మంత్రి అన్నారు. సినిమా రంగానికి సహకరిస్తున్నప్పుడు మీరు వచ్చి కలిస్తే సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాం. కలవటం, కలవకపోవటం వారి విజ్ఞతకే వదిలేశాం. వారు రాలేదని మేమెప్పుడైనా సినిమాలను అడ్డుకున్నామా? మనందరం కలిసి సమస్యలు పరిష్కరించుకుందామని నేను లేఖరాశాను. సినిమా ఇండస్ట్రీకి ఒక పాలసీ తీసుకొద్దామని అంటున్నాం. ఎగ్జిబిటర్లకు సమస్యలు ఉన్నాయి. సింగిల్ థియేటర్ల వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటివి పరిష్కరించుకోవడానికి ఓ విధానం తీసుకొస్తామని చెబుతున్నాం. అలాగే మల్టీప్లెక్స్‌లో టికెట్, తినుబండారాల ధరలపైనా విధి విధానాలు రూపొందించ బోతున్నాం. ఇందుకు సంబంధించి విచారణకు ఆదేశించాం. నివేదిక వచ్చిన తర్వాత దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. గత ప్రభుత్వంలా కక్షసాధింపు చర్యలు మాత్రం ఉండవని కందుల దుర్గేష్ అన్నారు. మమ్మల్ని కలవ లేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని తాము ఇబ్బంది పెట్టలేదని ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సినీ ప్రముఖులు కలవలేదని తాము ఎప్పుడైనా పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా? అని ప్రశ్నించారు. హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ ముందు ప్రపంచంలో థియేటర్లో బంధు అనే విషయం ఎందుకు బయటకు వచ్చిందన్నారు. సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైన వైఖరి అని పేర్కొన్నారు. సినిమా విషయాలపై పరిజ్ఞానం లేని వారు మాట్లాడుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ ఫైర్ అయ్యారు. ఏపీ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి, సినీ రంగానికి సంబంధించి ఇటీవల చోటుచేసుకున్న పలు పరిణామాల గురించి మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. కొందరి మాటలు అహంభావపూరితంగా ఉన్నాయి. ప్రతిసారీ ఎవరో ఒకరు టికెట్లు– పెంచమని వస్తున్నారు, మేం ఓకే చేస్తున్నాం. ఆ వెంటనే ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారు. అధికారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అయినా మేం సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం మేం రేట్లు– పెంపునకు అనుమతిస్తున్నాం’ అని అన్నారు. తెలుగు సినిమా పెద్దలు ఏపీ ప్రభుత్వాన్ని కలుస్తారా లేదా అనేది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం. మమ్మల్ని కలవలేదని ఏరోజూ తెలుగు సినిమా నిర్మాతల్ని ఇబ్బంది పెట్టలేదు. సినిమా టికెట్ల రేట్లకు సంబంధించి శాశ్వత విధానాన్ని ఏపీ ప్రభుత్వం రూపొందించబోతుంది. హరిహర వీరమల్లు విడుదలకు ముందే బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి వచ్చింది. బంద్ అనే విషయం ముందే తెలిసినా ఫిల్మ్ ఛాంబర్ ఎందుకు స్పందించలేదు. తెలుగు ఫిల్మ్ చాంబర్ ముందుగానే స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఏపీ ప్రభుత్వాన్ని కలవాల్సిందని నిర్మాత అల్లు అరవింద్ ఇప్పుడు చెప్పడం హర్షణీయం. ఈ వ్యవహారం నుంచి వైసీపీ లబ్ధి పొందాలని చూస్తుందని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.

# గుర్తింపు లేకున్న ఇంటర్మీడియట్ అడ్మీషన్లు తీసుకుంటున్న కాలేజీలు

**విద్యార్థులను మోసం చేస్తున్న ఇంటర్మీడియట్ కళాశాలల యాజమాన్యాలపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి.**

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మే 26:**
రాష్ట్రంలో ఇంటర్మీడియట్ కళాశాలలకు గుర్తింపు లేకున్న విద్యార్థులకు మాయ మాటలతో మోసం చేస్తూ విద్యార్థులను జాయిన్ చేసుకొని మోసం చేస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనీ పలు ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరీస్థూ ఇంటర్ బోర్డ్ నుండి అనుమతులు రాక ముందే అడ్మిషన్లు తీసుకుంటు చివరకు విద్యార్థులను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. అఫిలియేషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకునే కాలేజీ యాజమాన్యాలపై పీడియాక్ట్ కేసులు నమోదు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య గారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన కేటీఆర్



**హైదరాబాద్ వెలుతురు మే 26:**
తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) రజతోత్సవ సంబురాల పోస్టర్ ను ఇవాళ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణతో కలిసి హైదరాబాద్ లో ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్.. 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. దశాబ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం కేసీఆర్ గారి సారథ్యంలో సాగిన మలి దశ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎన్నో రకాల కార్యక్రమాలు అమలు చేశామని, టీజెఏఫ్ కి తాము ఎప్పటికీ అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. 31న జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా అల్లం నారాయణ కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణతో పాటు, టియుడబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సునీత లక్ష్మారెడ్డి, కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమా, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, టీయూడబ్ల్యూజే కోశాధికారి పి.యోగానంద్, టీయూ డబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రాకేష్ రెడ్డి, సోమేశ్, కోశాధికారి బాపు రావు, , చిక్కులు శ్రీనివాస్, ప్రవీణ్, సతీష్, దిలీప్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

- **అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు**
- **సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ**



**హైదరాబాద్,మే26( వెలుతురు):**
ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు– ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు–గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# దేశవ్యాప్తంగా కులగనన చేయాలని డిమాండ్ చేసింది రాహుల్ గాంధీ యే...

- మంత్రి పొన్నం ప్రభాకర్







**న్యూఢిల్లీ వెలుతురు మే 26:**
దేశవ్యాప్తంగా కులగనన జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేయడంతోనే కేంద్రం నేడు కులగనన మొదలుపెట్టిందని, ఇందుకు రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇండియా ఇంటర్ నేషనల్ సెంటర్ అఖిల భారత కాంగ్రెస్ ఓబీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు తెలిపారు.. సోమవారం రోజున ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఏఐసీసీ నాయకులు, పీసీసీ అధ్యక్షులు, ఓబీసీ మంత్రులు, బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపెట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ కేంద్ర ప్రభుత్వం జన గణన లో కుల గణన చేస్తామని ప్రకటన తో రాహుల్ గాంధీ గారికి అభినందనలు తెలుపుతూ కార్యక్రమం జరిగింది. తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వం చేసిన కుల గణన పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.కుల గణన అనంతరం సామాజిక న్యాయం జరిగేలా రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని దానికి అన్ని పార్టీలు మద్దతు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు ప్రభుత్వం నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి మా మాజీ సర్పంచుల సత్తా ఏంటో చూస్తాం

**రాష్ట్రానికి పెద్ద దిక్కుసిఎం గారే పెండింగ్ బిల్స్ ఇస్తా అని మాటిచ్చి మాట తప్పిండు.**

**నన్ను కోసుకొని తిన్నా రూపాయి లేవు అన్నోడు ఎలక్షన్ అయ్యాక గ్రామ పంచాయతీలకు డబ్బులు ఎక్కడనించి ఇస్తాడు?**

**మాకు నమ్మకం లేదు దొరా మీమీద.!**

**అవ్వదమ్మ అది అవ్వదు**

**ఇయ్యనే ఇయ్యడు మళ్ళీ అవే కేంద్ర నిధులు అవే మైంటెనెన్సు తప్ప కొత్తగా వీడేమి ఇవ్వడు**

**ఇచ్చేంత సీను లేదు గెలిచినా మళ్లీ అప్పులు తేవాలె అభివృద్ధి చేయాలె**

**అవార్డులు పంచాయతీ మంత్రి సీఎం అందుకుంటారు**

**అప్పులు ఆత్మహత్యలు మన సర్పంచుల గతి ఇదే ఉంటాది సూడుర్రి**

**ప్రజల నుంచి వచ్చే ఒత్తిడి తట్టుకోలేక మన సర్పంచులు అభివృద్ధి పనులు నెత్తినేసుకుంటారు అప్పుల పాలు అవుతారు**

**ఇదే కనపడుతోంది**

**తెలంగాణ సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**







**హైదరాబాద్ వెలుతురు మే 26:**
తెలంగాణ సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వియాదయ్య గౌడ్ మాట్లాడుతూ ఐదేళ్ల లో ఇప్పటికే మూడో వంతు కాలం గడిచింది. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ప్రజల ప్రతినిధులు ఏమ్మెల్యే లు, ఎంపీ లు, ఏమ్మెల్సీ లు మాత్రమే ఉన్నారు మొత్తం తిప్పికొడితే 200 దాటరు. వీళ్ళేం పెద్దగా ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోలేదు కానీ ఇప్పుడు లోకల్ ఎన్నికలపుడు మాత్రం తప్పక ప్రజల ఆగ్రహాన్ని చవిచూడటం ఖాయం.
కానీ గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీ జడ్పీటీసీ లు మండలాల్లో జిల్లాల్లో ఎంపీపీ, జడ్పీపీ లు మున్సిపాలిటీ కౌన్సిలర్ చైర్మన్ మొత్తం కలిపితే ముప్పై వేల పై చిలుకు ఉంటారు. సర్పంచుల పెండింగ్ బిల్స్ ఇచ్చే దిక్కులేక సమస్య ల చిట్టా పెరుగుతూనే ఉంది, ప్రజల్లో ఆగ్రహజ్వాలలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఎన్నికలు ఇపుడు స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులు లేక పాలన అస్తవ్యస్తంగా మారింది. లోకల్ ఎన్నికల్లోకి వెళ్తే ప్రజలు గల్లా పట్టుకొని సమస్యల పరిష్కారం నుంచి ఎన్నేళ్లు తప్పించుకుంటారు అని అడుగుతారు అపుడు మొహం ఏడ పెట్టుకోవాలో తెలుస్తది.
పెట్టండి ఎన్నికలు ఇప్పటికి
1. రైతు ఋణమాఫీ పూర్తీ కాలేదు
2. రైతు భరోసా మొత్తం రాలేదు
3. వృద్యాప్య, ఒంటరి, దివ్యంగుల పెన్షన్ లు ఒకటీ ఇవ్వలేదు
4. పెన్షన్ లా పెంపు అసలే లేదు
5. మహిళలకి మహాలక్ష్మి ?2500 రెండున్నర వేలు ప్రతినెలా ఇస్తామని ఇయ్యలేదు
6. పెళ్ళికి తులం బంగారం ఇవ్వలేదు
7. కౌలు రైతులకి చేయూత అసలే లేదు
8. అమ్మాయిలకి స్కూటీ ఏడపాయెనో
9. విదేశీ విద్య అసలే లేదు
10. మండలానికో ఇంటర్నేషనల్ స్కూలు ఎటుపోయెనో
11. ఇలా 420ం పైగా హామీలు గాల్లో తేలుతున్నాయి
గ్రామానికి ఏ ప్రజా ప్రతినిధి వచ్చిన గట్టిగానే వేసుకుంటారు సూడుర్రి జర్ర

# అచ్చంపేట అభివృద్ధి పథంలో కీలక ముందడుగు!

*రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క*







**వెలుతురు న్యూస్, అచ్చంపేట:**
నియోజకవర్గంలో నేడు పలు విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుదస్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రారంభించారు. వంగూర్ మండలం, పోల్కంపల్లి గ్రామంలో 25 కోట్లతో 132/133 కె.వి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. అచ్చంపేట మండలం బొమ్మన్ పల్లి గ్రామంలో 1.82 కోట్లు పదర మండలంలో – 1.73 కోట్లతో నిర్మించిన 132/33 కె.వి 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం చేసిన డిప్యూటీ సీఎం 33/11 కేవీ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేశారు. బకారం, గ్రామం లింగాల మండలం – 2.24 కోట్లు గట్టు తుమ్మెన్, గ్రామం బాల్మూర్ మండలం – 2.54 కోట్లు కాంసాని పల్లి, గ్రామం ఉప్పునుంతల మండలం – 2.49 కోట్లు ఉల్పర, గ్రామం వంగూర్ మండలం – 2.74 కోట్లు సింగారం, గ్రామం అచ్చంపేట మండలం – 1.99 కోట్లు వెచ్చించి శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి , ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి , మైనార్టీ చైర్మన్ ఒబెదుళ్ళ కొత్వాల్, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెలుతురు ఎడిటోరియల్ https://epaper.velthuru.com

## సంపాదకీయం..

# ధాన్యం కొనుగోళ్లు మిథ్య !

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవుతున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా  వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే  స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గట్టెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

# “పైకి బహుజన సిద్ధాంతం...
# లోపల కులాధిపత్యం!”



కల్వకుంట్ల కవిత తన తండ్రి మరియు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు రాసిన లేఖ పార్టీ రాజకీయాలలో మళ్లీ ఉత్కంఠ రేకెత్తించింది. ఈ లేఖలో ఆమె తన బాధను, నిరాశను, అలాగే పార్టీ వ్యవహారాల్లో తాను ఎదుర్కొంటున్న నిర్లక్ష్యాన్ని వ్యక్తపరిచినట్టు తెలుస్తోంది. పార్టీ ప్రారంభ దశల నుంచి కవిత బీఆర్ఎస్ ఉద్యమంలో పునాదిరాళ్లా పనిచేశారు. తెలంగాణ ఉద్యమం వేళ ఆమె చేసిన ప్రజా చైతన్య పర్యటనలు, సాంస్కృతిక కార్యక్రమాలు పార్టీకి మద్దతుగా నిలిచాయి. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి తరువాత పార్టీపై ప్రజల్లోని నమ్మకం తక్కువైంది. ఇదే సమయంలో పార్టీ నేతల్లోనూ అంతర్గత అసంతృప్తి పెరిగింది. ఈ సంక్షోభ పరిస్థితిలో తనను మరుగున పెట్టడానికి ప్రయత్నం జరుగుతోందని, తాను పార్టీకి పని చేసిన పద్ధతిని విస్మరించి, నడిపే వ్యవస్థలో తనకు ప్రాధాన్యం లేకుండా పోతుండడం బాధాకరమని కవిత లేఖలో పేర్కొనినట్టు సమాచారం.ఒక దశలో మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన కవితను, ఇప్పుడు ఆ పార్టీ మహిళా నేతగా గౌరవించకపోవడం రాజకీయంగా పెద్ద చర్చనీయాంశమవుతోంది. ఆమె టీఆర్ఎస్ ఎంపీగా ఉండగా, పార్లమెంటులో గట్టిగా మాట్లాడిన దృశ్యాలు ఇప్పుడు మళ్లీ చర్చల్లోకి వచ్చాయి. ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఆమెను పంపించినప్పటికీ, పార్టీ కీలక నిర్ణయాల్లో ఆమెకు స్పష్టమైన స్థానం లేకపోవడాన్ని ఆమె తండ్రికి లేఖ రాసేంతగా బాధించింది. ఈ లేఖ ద్వారా కవిత తన అస్తిత్వం కోసం పోరాటం ప్రారంభించిందా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. తండ్రి–కూతుర్ల మధ్య అంతర్గత వివాదమా? లేక పునర్నిర్మాణానికి ఒక సంకేతమా? అన్నదీ తెలియదు. అయితే పార్టీ అభివృద్ధికి మహిళా నేతల పాత్ర అవసరమని చెబుతూ, తనకు కలిగిన బాధను ఆమె వ్యక్తపరిచిన విధానం, ఆమెలో రాజకీయ స్పష్టతను చూపిస్తోంది.ఇదంతా ఆమె “అస్తిత్వం కోసం డ్రామా”నా? అనే విమర్శలు కూడా వెలువడుతున్నాయి. కానీ ఇది కేవలం వ్యక్తిగత హక్కుల కోసం నిలబడే మహిళా నేత స్వరూపంగా చూడాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ లేఖ బీఆర్ఎస్ లో నేతల మధ్య ఉన్న అంతర్గత ఉత్కంఠకు ప్రతిరూపం. పార్టీ పునర్నిర్మాణంలో మహిళల పాత్ర, నాయకత్వం మీద మరింత స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ఈ సంఘటన పార్టీఆత్మపరిశీలనకుదోహదపడుతుందా? లేదా మరింత విడదీయడానికి దారితీస్తుందా? అనే ప్రశ్నలకు సమాధానం కాలమే ఇవ్వాలి.

ఇక అసలు విషయానికి వద్దాం బీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గత పదేళ్లుగా కీలకంగా వ్యవహరిస్తున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), ప్రత్యేకించి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ప్రజలకు ఆశలు నూరిన నాయకుడిగా గుర్తింపు పొందినవాడు. కానీ అధికారంలో ఉన్నంత కాలం బహుజన వాదాన్ని పక్కన పెట్టిన కేసీఆర్, ఇప్పుడు ఎన్నికల ఫలితాల్లో పరాజయం చూసిన తరువాత మళ్లీ 'బహుజన' ముసుగు వేసుకునే ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ఇందులో ముఖ్యపాత్రగా వినిపిస్తున్నది కవిత పేరు. ప్రజల సహానుభూతిని దక్కించుకోవడానికి, మహిళల పేరుతో కొత్త కథనాలు తయారు చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో బహుజనులు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు కీలకంగా పాల్గొన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత వారికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది. మంత్రివర్గాల్లో, పాలనలో, నిర్ణయాల్లో బహుజనుల పాలు చాలా తక్కువగా ఉండటం చర్చనీయాంశమైంది.2023 ఎన్నికల్లో పరాజయం అనంతరం బీఆర్ఎస్ ఓటమికి కారణాలు విశ్లేషించాల్సిన అవసరం ఉండగా, కేసీఆర్ బదులుగా ఒక కొత్త 'ప్లాన్ బి' అమలుకు దిగినట్టు కనిపిస్తోంది. అందులో భాగంగా కవితను బహుజన, మహిళా నాయికగా ప్రజలకు చూపిస్తూ కొత్త రాజకీయ పావులు కదుపుతున్నారు. కవిత అరెస్టు, ఇడీ కేసులు, కాంగ్రెస్ విమర్శలు...ఇవన్నీ కలిపి ఒక దాడిగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ వర్గాలు కవితను లక్ష్మీబాయి, సావిత్రిబాయి పులే,బంగారు బతుకమ్మకు అంబాసిడర్, జానపద నాయకురాలిగా మలచే ప్రయత్నం చేస్తున్నాయి. ఆమెపై జరిగిన అరెస్టును 'మహిళా ఆత్మగౌరవంపై దాడిగా'మలచి, దీనిపై ఉద్యమం చేసే ప్రయత్నాలు చూస్తున్నాం. అయితే గత పదేళ్ల పాలనలో ఆమె చేసిన పనులు, ఆమె పాలన తీరుపై సమీక్షచేస్తే ఆమె నిజంగా సామాజిక తెలంగాణ అంటూ బహుజనుల నాయిక అన్న మాటను నమ్మడం కష్టం. కవితను ముందుంచి బహుజన వాదాన్ని 'బ్రాండ్' చేయడం కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో భాగంగా కనిపిస్తోంది. బహుజన వాదానికి వాస్తవ ప్రాతినిధ్యం ఇచ్చే స్థానం బదులుగా, కుటుంబ సభ్యులని మళ్లీ నిలబెట్టే ప్రయత్నం చేస్తూ ఉన్నారు. ఇది నిజమైన బహుజన స్వరం కాదు ు మేకపుటి ముసుగు మాత్రమే. ఈ మాయ రాజకీయాలను బహుజన సంఘాలు, ఉద్యమకారులు, ప్రజాసంఘాలు విశ్లేషించాలి. గతంలో మాదిరిగా కేసీఆర్, మాటలకు మోసపోవద్దని వారు ఆత్మపరిశీలన చేయాలి. నిజమైన బహుజన ఆత్మగౌరవానికి అవసరమైనది ప్రాతినిధ్యం, పాలనా భాగస్వామ్యం, ఆర్థిక భాగస్వామ్యం. బీఆర్ఎస్ అనుబంధ మీడియా మరియు కొన్ని ప్రజా వేదికలు ఇప్పుడు కవిత పేరుతో బహుజన, మహిళా ఉద్యమాల కథనాలను పునర్నిర్మిస్తున్నారు. ఇది ఒక రకమైన ప్రజాపొయిటిక్స్ ు 'నాయకత్వాన్ని కాపాడుకోవాలంటే ప్రజల జోలికి వెళ్లాలి' అన్న ఆలోచనతో. ముందుకు సాగాలని చూస్తున్నారు. బహుజన వర్గాలు, మహిళా సంఘాలు, సామాజిక న్యాయ ఉద్యమాలు ు వ్యక్తిగత నాయకత్వాల కన్నా సిద్ధాంతాలకే మద్దతు ఇవ్వాలి. కేవలం ఒక కుటుంబ పాలనను సమర్థించడమే గాక, బహుజనుల వాస్తవ సమస్యలపై ఆలోచించే వారిని ప్రోత్సహించాలి. తెలంగాణ ప్రజలు గతంలో మాయా రాజకీయాలను నమ్మి మోసపోయారు. ఇప్పుడు మరోసారి మాయాజాలం, బహుజన ముసుగులో వ్యక్తిగత రక్షణ ప్రయత్నాలను ప్రజలు గుర్తించగలగాలి. సమాజంలో నిజమైన మార్పు కోసం బహుజనులు ఐక్యంగా, స్పష్టమైన దారిలో ముందుకు సాగాలి.

**కల్వకుంట ఫ్యామిలీ కొరకు బహుజనులు త్యాగాలెందుకు?**

తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం దేశ రాజకీయ చరిత్రలో అత్యంత భిన్నమైనది. ఈ ఉద్యమంలో పల్లెలోని రైతు నుంచి నగరంలో పని చేసే కార్మికుడివరకు ప్రతి బహుజన కుటుంబం నిస్వార్థంగా పాల్గొంది. పదేళ్లుగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా, ఈ ఉద్యమ ఫలితాలు మాత్రం కేవలం కల్వకుంట కుటుంబానికి మాత్రమే దక్కినట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో “కల్వకుంట ఫ్యామిలీ కొరకు బహుజనులు త్యాగాలు అవసరమా?” అన్న ప్రశ్న చాలా తగినది. బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం, ప్రజల కోసం పాలన చేసే అవకాశం వచ్చింది. కానీ ఆ అవకాశం కుటుంబ హితానికి మారిందా అన్న అనుమానం స్పష్టంగా కనిపిస్తోంది. ఆయన కుమార్తె కవితకు ఎమ్మెల్సీ పదవి, కుమారుడు కేసీఆర్‌ను కేబినెట్‌లో డిప్యూటీ సీఎం స్థాయిలో నిలబెట్టడం, తమ వర్గపు వారు ప్రత్యంగి కీలక పోస్టులు – ఇవన్నీ ఒక కుటుంపాలనను తలపిస్తున్నాయి. ఈ పదేళ్లలో బహుజన వర్గాలకు చెందినవారికి ప్రభుత్వంలో ఎంత ప్రాతినిధ్యం దక్కింది? ఏ backwards caste నాయకుడికైనా మంత్రివర్గంలో కీలక పదవి దక్కిందా? ఒకే ఒక్క నాయకుడికి పదే పదే అవకాశం ఇచ్చి, మిగిలిన వారిని అణచివేసిన తీరు స్పష్టంగా ఉంది. ఉద్యోగాల విషయంలోనైనా, సంక్షేమ పథకాల విషయంలోనైనా, బహుజనులకు కొంత ఆదరణ లభించినా, అది బీఆర్ఎస్ నాయకుల ఘనతకంటే ఉద్యమ ఫలితంగా వచ్చిందని భావించాలి. బహుజన వర్గాలు బతుకుదెరువు కోసం శ్రమిస్తున్న శ్రమజీవుల సముదాయం. పదేళ్ల పాలనలో వీరి జీవితం మౌలికంగా మెరుగుపడిందా? గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు గుండెకు తట్టే ఉపాధి సమస్యలు, అభివృద్ధి చెందినట్లు చెబుతున్న నగరాల్లోనే స్లమ్ ఏరియాల్లో వారి నానాటికీ పోరాటం కొనసాగుతోంది.దళితుల, బీసీల, ఓబీసీల క్షేమం కోసం అనేక హామీలు ఇచ్చినా, అవి నెరవేరిన ఘట్టాలు తక్కువే. ఒక్కొక్కసారి ఉద్యమ సమయం వచ్చినప్పుడు మాత్రమే బహుజన నేతలను గుర్తుంచుకొని వేదికలపై ఉంచడం, తరువాత మరిచిపోవడం – ఇది రాజకీయ ఆచరణగా మారింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ముఖ్య పదవులు, ప్రాజెక్టుల లాభాలు, కాంట్రాక్టులు – ఇవన్నీ ఓ నిర్దిష్ట వర్గానికి కేంద్రీకృతమయ్యాయి. ఇది తెలంగాణ బహుజనుల ఆశల్ని మళ్లీ నలుగురి చేతుల్లోకి పరిమితం చేసే ప్రయత్నమే.



ఉద్యమ సమయంలో అందరి త్యాగాలతో వచ్చిన రాష్ట్రంలో, అభివృద్ధి ఫలాలు మాత్రం కొద్దిమందికే చెందడమంటే ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకం. ఇప్పుడు బహుజనులు ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది – మన త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ మనకేం ఇచ్చింది? మన ఉద్యమం ఫలితంగా ఏర్పడిన గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో మనకెంత ప్రాధాన్యం దక్కింది? బహుజన నాయకత్వం బలపడకపోతే, కల్వకుంట కుటుంబానికి త్యాగాలు చేస్తూ పోదామా? మనమేమి పొంద కూడదా?

తెలంగాణ ఉద్యమాన్ని మతిమరుపు చేసేందుకు ప్రయత్నించేవాళ్లు ఇప్పుడు మళ్లీ బహుజనుల మనోభావాలపై రాజకీయం చేస్తున్నారు. బహుజనులు ఇక త్యాగాలు చేయడమే కాదు, తాము తలపోసిన రాష్ట్రంలో న్యాయం దక్కేలా రాజకీయ స్పష్టత, చైతన్యం, సంఘటిత పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. కల్వకుంట కుటుంబ పాలన న్యాయమా అనేది ప్రజలే తేల్చాలి – కానీ ఈసారి అయినా బిఆర్ఎస్ పాలనలో బహుజనులు మళ్లీ మోసపోకూడదు అనేది గుర్తుపెరగాలి .



మన్నారం నాగరాజు

# మహానాడుకు నేతల సిద్ధం

- భారీగా తరలి రావాలన్న జివి



**గుంటూరు,మే 26( వెలుతురు):** కడపలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అందుకు ముఖ్య నేతలు, కార్యకర్తలు బయలుదేరాలని గుంటూరు టిడిపి నేత, ఎమ్మెల్యే జివి ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహానాడు సన్నాహక కార్యక్రమంలో భాగంగా టీడీపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచక పాలన వలన రాష్ట్రం సర్వనాశనం అయిపోయిందని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి గానే అసెంబ్లీలోకి అడుగుపెడతానన్న ఆయన శపథం నెరవేరిన క్రమంలో అధికారం దక్కించుకున్న తరవాత జరుగుతున్న తొలి సభ కావడంతో అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. సమస్యలపై మహానాడులో చర్చించేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు.

## నేటినుంచి టిడిపి మహానాడు

ప్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. మహానాడు జరిగే ప్రాంగణం సమీప ప్రాంతాలన్నింటినీ హోర్డింగ్‌లతో నింపేశారు. అధికారం దక్కడంతో మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. తొలిరోజు ప్రతినిధుల సభతోపాటు రెండవ రోజు సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా తదనుగుణ ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులకుపైగా ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుండగా అవి తుదిదశకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి జరగబోయే టీడీపీ మహానాడుకు మంత్రులు కడపకు బయలుదేరి వెళ్తున్నారు. ఇప్పటికే చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయాన్ని చాటుకున్నారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు. మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ బయలుదేరారు మంత్రి. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు. మరోవైపు కడప జిల్లాలో మహానాడు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంత్రి నారా లోకేష్ మహానాడు వద్దకు రానున్నారు. అంతేకాకుండా ఇప్పటికే మంత్రులు, టీడీపీ నేతలు కడపకు చేరుకున్నారు. మంగళవారం కడప మహానాడుకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. నేటి నుంచి మూడు రోజుల మహానాడు జరుగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు- చేశారు. కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణాలను ఏర్పాటు- చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలుకానుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరుగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. అలాగే రెండో రోజు ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని నివాళులర్పించనున్నారు. ఆరు సూత్రాల్లో మిగిలిన నాలుగు సూత్రాలపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం తరువాత.. అధ్యక్షుడు ప్రసంగించనున్నారు. ఇక చివరి రోజు భారీ బహిరంగ సభను ఏర్పాటు- చేశారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది రానున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## చురుకుగా కదులుతున్న నైరుతి

- బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్



**హైదరాబాద్,మే 26( వెలుతురు):**

నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ప్రస్తుతం రుతుపవనాలు లక్షద్వీప్, కేరళ రాష్ట్రంలో పూర్తిగా.. కర్ణాటక, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వచ్చే రెండ్రోజుల్లో మధ్య అరేబియన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ కొంకణ్ తీరంలో రత్నగిరి, దాపోలి మధ్యలో వాయుగుండం తీరం దాటే అవకాశమున్నట్టు పేర్కొన్నది.ఈనెల 27న పశ్చిమ మధ్య, సమీప ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశమున్నట్టు వివరించింది. దీంతో రెండ్రోజులపాటు- రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అకక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసినట్టు పేర్కొన్నది. సోమ, మంగళవారాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురవడంతోపాటు-, పలు ప్రాంతాల్లో పిడుగులు పడేఅవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు అరేబియా సముద్రంలోని వాయుగుండం, ఉత్తర బంగాళాఖాతం లో ఏర్పడే అల్పపీడనం ప్రభావంతో ఏపీలో మూడ్రోజులు భారీ వర్షాలతోపాటు-, సముద్ర తీరం వెంబడి గంటకు 40-50కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో అత్యధికంగా 12.52సెం.మీ వర్షపాతం నమోదైంది.

# కరాటేలో వరల్డ్ రికార్డ్ సాధించిన అక్కా చెల్లెలు

- వరల్డ్ రికార్డ్ ఆపరేషన్ సిందూర్ కు అంకితం





**కాచిగూడ వెలుతురు మే 26:**

కరాటేలో వరుసగా 6వ సారి వరల్డ్ రికార్డ్ సాధించి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు అక్కా చెల్లెళ్లు ఇద్దరు. గాంధీనగర్ ప్రాంతానికి చెందిన జి.అమృతరెడ్డి, జి. ఘణ సంతోషిణి రెడ్డి అక్కా చెల్లెళ్లు ఇద్దరు చిన్నతనం నుంచే కరాటేలో శిక్షణ పొందుతూ ఇప్పటికే అనేక అవార్డులు అందుకుని, రికార్డులు సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమిలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కా చెల్లెళ్లు ఇద్దరు సెల్ఫ్ డిఫెన్స్ లో 9 నిమిషాల 36 సెకండ్లలో 121 టెక్నిక్స్ ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. 11 నిమిషాల్లో చేయాల్సిన టార్గెట్ ను కేవలం 9:36 నిమిషాల్లో రికార్డ్ ను పూర్తిచేసి అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ కో ఆర్డినేటర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి పాల్గొని రికార్డ్స్ సాధించిన అక్కా చెల్లెళ్లు ఇద్దరు అమృతరెడ్డి, ఘణ సంతోషిణి రెడ్డిలకు సర్టిఫికెట్స్, మోడల్స్ అందజేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించిన అక్కాచెల్లెళ్లు తమ విజయాన్ని ఆపరేషన్ సిందూర్కు అంకితం చేస్తున్నామని తెలిపారు. భారత సైన్యానికి, నరేంద్రమోదీ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్, మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక, సమాచార హక్కు మాజీ కమీషనర్ ఖలీల్ ఉద్దీన్, డాక్టర్ కృష్ణారెడ్డి, అకాడమి డైరెక్టర్ డాక్టర్ జీవిస్ గోపాల్ రెడ్డి తదితరులు అక్కా చెల్లెళ్లు ఇద్దరి అభినందించారు.





# మూడు పార్టీలు అగ్రకుల నాయకుల పెత్తనమే

- ఓబిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డా. అవ్వారు వేణు కుమార్
- మన ఓట్లు మనకే వేసుకుందాం!
- బీసీ రాజ్యం సాధిద్దాం!!
- బీసీ సీఎం సాధిద్దాం!!!
- మద్యంతోనే ప్రభుత్వాలకు తెలిసిన సులువైన రాబడి మార్గం
- మద్యం తోనే బడుగు బలహీన వర్గాల జీవితాలు అంధకారం



**హైదరాబాద్ వెలుతురు మే 26:**

గడిచిన 77 ఏండ్ల అగ్రవర్ణ ప్రభుత్వాల పాలన లో బడుగు బలహీన వర్గాలకు జరిగినది ఏమీ లేదని ఓబిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి , కెసిఆర్ కుటుంబాల ఆస్తులు పెంచుకున్నరని ,అధికారం,సంపద అనుభవించి కాస్త మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేశారని అన్నారు. ఇంత జరుగుతున్నా అజ్ఞానం లో మన బీసీ నాయకత్వం ఇంకా అగ్రకుల లా పార్టీల కాడ అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు . బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం" బీసీ సంఘాలు అన్నిటిని ఒక తాటి పైకి తీసుకొస్తున్నప్పటికీ అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ, కేంద్రంలో ఉన్న పార్టీ ల లో ఉన్న అగ్రకుల నాయకత్వం ఒకటై బీసీలను డైలమాలలో ఉండేటట్టు ప్రకటనలు చేపిస్తున్నారు . అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్టు, గత ప్రభుత్వాన్ని ఏమి తీసిపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మద్యాన్ని గ్రామీణ ప్రాంతంలో,పట్టణ ప్రాంతాలలో ఏరులై పారిస్తుందని అన్నారు . గత11 సంవత్సరాల కాలంలో విద్యార్థుల చదువుల డ్రాప్ అవుట్ సంఖ్య పెరిగిపోయిందని, అలాగే యువత,ఎందరినో మద్యం బానిసలుగా చేసి మధ్యలోనే స్మశానాని కి వెళ్ళిపోతున్నారని, బడుగు బలహీన వర్గాల జీవితాలు మద్యం మత్తులో ఉండేటట్లు ప్రభుత్వాలే చూస్తున్నాయని అన్నారు . సంవత్సరానికి 30 వేల కోట్ల ఆదాయం మద్యం తో వస్తున్నప్పటికీ ,మళ్లీ మద్యం రేట్లను పెంచడం వల్ల ప్రతి నెల 500 కోట్లు అదనంగా ప్రభుత్వానికి రాబడి వస్తుందని, కేవలం ప్రభుత్వాలకు ఆదాయాలు సృష్టించే సులువైన మార్గం "మద్యం పాలసీ "అయిందని అన్నారు. గడిచిన 77 ఏళ్ల పాలన పరిశీలించినట్లయితే బడుగు బలహీన వర్గాల జీవితాలు చెప్పుకోదగ్గ మార్పులు ఏమీ రాలేదని విద్యా,ఉద్యోగ,సామాజిక రాజకీయ రంగాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని గణాంకాలు చెబుతున్నాయి కృతచేశారు . ఈ 77 ఏళ్ల సంవత్సరకాలంలో మీడియా,హెూటల్లు కాలేజీలు, రియల్ ఎస్టేట్, పెద్ద పెద్ద కాంట్రాక్టులు, హాస్పిటల్, సినిమా థియేటర్లు, రాజకీయాలు అగ్రకులాల గుప్పెట్లో ఉన్నాయని గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చిన తొలినాలలో 40 సంవత్సరాలు బిసి లకు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు ఖాళీ లు ఉన్న , రిజర్వేషన్లు లేక దాదాపు రెండు తరాల బిసి మేధో శక్తిని కోల్పోయామని అన్నారు. పేరుకే మూడు పార్టీలు - అందరూ అగ్రకులాల నాయకులు - వాళ్లందరి విధానాల రూపకల్పన ఒక్కటే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా మన ఓట్లు మనకే వేసుకుందాం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు ఉన్నతమైన విధానాలు తయారు చేసుకోవాలంటే బిసి రాజ్యాన్ని బిసి సీ.ఎం ను సాధించుకుందాం.



# డీఎస్పీ రవీందర్ రెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ ఘన సన్మాన సభ









**పటాన్‌చెరు వెలుతురు మే 26:**
పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో రామచంద్రపురం శ్రీ కన్వెన్షన్ హాల్ లో డీఎస్పీ రవీందర్ రెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించబడింది. పటాన్‌చెరు డీఎస్పీగా తన పదవీకాలాన్ని పూర్తి చేసి బదిలీ అయిన రవీందర్ రెడ్డి గారి ప్రజాసేవా కృషికి గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఆయనను కాట దంపతులు (కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా గారు) ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ, "రవీందర్ రెడ్డి గారు విధినిష్ఠతో, ప్రజలతో సమన్వయంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు," అని ప్రశంసించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ సంజీవ్ రావు హాజరై, రవీందర్ రెడ్డి గారి సేవలను ప్రశంసించారు. ఆయన ప్రజలతో పాటు పోలీసు వ్యవస్థకు చేసిన కృషి, క్రమశిక్షణ, నిబద్ధత యావత్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సన్మాన సభకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మీడియా ప్రతినిధులు హాజరై, సభను మరింత విశిష్టంగా మార్చారు.

# సాధింపుల రాజకీయంలో వనపర్తి..!?

- బూటకపు సమితి ఏడుపు విడ్డురం...!?
- అక్రమ కేసులంటుంటే గురిగింజ తన నలుపు మరిచినట్టుగా ఉంది..!
- పదేళ్ల పాలనలో పదుల సంఖ్యలో కేసులు...!?
- పదిమంది చెప్పినప్పటికి పెడచేవిన పెట్టిన గతం..!
- ఖచ్చితంగా చెప్పినోడితో గొడవలు పడ్డవైనం..!
- శివపై దెబ్బల వర్షం.. జర్నలిస్ట్ లపై కేసుల పర్వం...!?
- సిగమూగిన సింగిరెడ్డి గతం మరిస్తేఎట్లా.. బాధితులు!?
- సీఐలతో సింగిరెడ్డి దోస్తాన్ మరువలే...!?
- కాంగ్రెస్ నాయకులు సైతం కళ్ళు తెరుచుకోవాలె...!
- మీ తలతిక్కతనం ఎమ్మెల్యే కు బద్నామ్...!
- అందరితో కలిసే వ్యక్తి ఎమ్మెల్యే అనే పేరును రూపు మాపొద్దు..!
- మీ కొందరి స్వార్థం ఎమ్మెల్యే కు శాపం కావద్దు...!
- ప్రజా క్షేత్రంలో అందరం ఒక్కటే...!?
- గతంలో ఎంత చెప్పినా వినని సింగిరెడ్డి...!
- ఇప్పుడు అనుభవిస్తున్న తీరు తో నైనా నాయకులకు తెలవాలి..!



**డాక్టర్ మురహరి బుద్ధారం..**
ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు 9441739988.





వనపర్తి వెలుతురు 26,మే 2025:
వనపర్తి ఇది పేరు ఎన్నిక గల జిల్లా చదువుతోపాటు రాజకీయ చదరంగంలో సైతం ముఖ్యమంత్రులకు ముఖ్య అనుచరులుగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి తో పాటు జిల్లా ప్రజలకు చేరువలో ఉండే నాయకులు ఉన్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో సైతం వనపర్తి కోటను తెలంగాణ కిరీటంగా మార్చిన పరిస్థితులు కూడా ఉన్నాయి. అయితే ఎందరో నాయకులు వనపర్తి నియోజకవర్గం ఏలినప్పటికీ అతి తక్కువ సమయంలోనే ఊహించని రీతిలో ప్రస్తుత ఎమ్మెల్యే మెగా రెడ్డి చక్రం తిప్పడంతో వనపర్తి ప్రజలు మొట్టమొదటిసారిగా ఒక ఉన్నతమైన అవకాశం కల్పించారు. దీని వినియోగించుకునేందుకు మెగా రెడ్డి కృషి చేస్తుంటే కొంతమంది అనునాయులు దుర్వినియోగం చేస్తున్న పరిస్థితుల సైతం అప్పుడప్పుడు కనిపిస్తున్నది కొంత నిజం ఉండవచ్చు. అసలు వనపర్తిలో ఈ కల్చర్ గతంలో ఎప్పుడూ లేదు, అటువంటిది గత పది సంవత్సరాలలో ఊహించని పరిస్థితులు, కేసులతో బెదిరింపులు, రాచరిక వ్యవస్థ, నేను చెప్పిందే వేదం,శాసనం అంటూ ప్రజల్లో తెలియని భయాందోళన వాతావరణం కల్పించి, అనాలోచిత ధోరణితో ప్రజాక్షేత్రంలో తెలంగాణ సెంటిమెంట్ తో ఇచ్చిన గెలుపును సైతం దుర్వినియోగం చేసుకోవడంతో అభివృద్ధిలో భాగస్వామ్యం వహించినప్పటికీ, అనవసరపు కేసులు పెట్టి అమాయకులను పీడించి, అనామకులను బెదిరించి కొందరు సీఐలతో సఖ్యతగా ఉండటంతో ఏకంగా దోస్తాన్ చేసిన కీర్తిని మూటగట్టుకుని ప్రజల్లో వనపర్తి చరిత్రలో లేని వింత వాతావరణాన్ని నిర్మించి, నేడు కొందరు అనుచరులను తీసుకొని జిల్లా ఎస్పీ కార్యాలయం పైకి వెళ్ళటం నీ మరో అసహనపు చర్యకు అవకాశం కల్పించిన వ్యక్తిగా నీవు మరో కీర్తిని ఏర్పరచుకున్నావే తప్ప మరోటి లేదని అనవచ్చు. ఎందుకంటే గత ఎస్పీలను నీ ఇంటి చుట్టూ తిప్పుకొని, జర్నలిస్టులపై పెట్టిన కేసులపై పలుమార్లు హెచ్చరించినప్పటికీ, వితండవాదంతో గొడవపడ్డావే తప్ప వాస్తవికథను గ్రహించలేని మంకుతనం పాటించిన రోజులు గురతుకు తెచ్చుకో, వాటితో పోల్చితే ఇప్పుడున్న పరిస్థితి ఏంటో అర్థం అవుతుంది.

అలాగే చట్టం ఎవ్వరికీ చుట్టం కాదు నాడు నీకు జై కొట్టిన అధికారులు రేపు మరొకరికి జై కొట్టవద్దని ఎక్కడా రాసిపెట్టిలేదు. అలాగే ప్రజల మన్ననలు పొందిన రావుల చంద్రశేఖర్ రెడ్డి, చిన్నా రెడ్డి లే నేడు సమాజంలో ఎంతటి వివక్షకు గురయ్యారో గ్రహిస్తే ప్రజల దగ్గర ఎంత విర్ర వీగితే అంత దారుణ పరిస్థితిని ఎదురుకుంటాం అనే పాఠం నిరంజన్ రెడ్డి వల్ల మరెందరికో అర్థం అవ్వాలి. లేని పక్షంలో ఎవ్వరమైన ఇదే పరిస్థితిని చవి చూడక తప్పదు. అదే విధంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు సైతం వాస్తవం మరిచి ప్రజా వ్యతిరేఖ చర్యల్లో పాల్గొంటూ సహనంతో ఉన్నవారిపై పదే పదే వేధింపులకు పాల్పడితే పిల్లి సైతం పులి అవుతుందని గ్రహించాలి. గత మంత్రి ముఖ్య అనుచరులు మా కడుపు నిండితేచాలని మంత్రి తో చేయించిన కంత్రి పనులే నేడు గత మంత్రి స్థాయిని దిగజార్చయి. అలాగే నేడు ఎమ్మెల్యే వెంట ఉండే ప్రతి ఒక్కరూ ఈ విషయం గ్రహించి నడుచుకొని చట్టాన్ని చుట్టంగా కాకుండా కొంత పరిధిని దానికి ఉంచితే అది అందరికీ మంచిది. అదే విధంగా అధికారులు సైతం ప్రతి అంశంపై పరిది దాటి ప్రవర్తిస్తే గత ప్రభుత్వంలో పనిచేసిన ఎస్పైల పరిస్థితి ఏమిటని నెమరు వేసుకోండి. ఎందుకంటే ఈ పూట గడిస్తే చాలు అనుకోవటానికి మీరు రాజకీయ నాయకులు కాదు. మినిమం 35 సంవత్సరాలు విధులు నిర్వహించి ప్రజా పన్నులచే జీతం తీసుకునే ఉద్యోగులు. నేడు లంచం లేదా అధికారం మత్తులో ఒక్క తప్పటడుగు వేస్తే అది మీ కెరీర్ ను వంద తప్పటడుగులు వేయిస్తుంది. అలాగే గత పది సంవత్సరాలనుండి తెలంగాణను నాశనం చేసిన పరిస్థితి మరిచి నేడు ముసలి కన్నీరు కారుస్తూ వనపర్తిని జిల్లాను గత మరియు ప్రస్తుత నాయకులు అబాసుపాలు చేయకుండా ఎమ్మెల్యే ను ఎమ్మెల్యే గా, అధికారిని అధికారిగా చూస్తూ, ప్రజల్లో తెలియని తనంతో లేదా ఆవేశంతో చేసిన తప్పులను సరిదిద్దుకునే అవకాశాలు ప్రజలకు ఇచ్చేవిధంగా వనపర్తి అభివృద్ధి నిర్మాణంలో అందరు భాగస్వామ్యం వహించాలని, ప్రజా మరియు కార్మికుల సమస్యలపై ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షం, మిత్ర పక్షం ఆలోచన చేయాలని పత్రిక ముఖంగా ఐఎన్టీయుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా వనపర్తి వాసిగా సూచించటమైనది.

## తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- సుష్మా హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ సింహ నేతృత్వంలో విజయవంతం
- ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త,లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ అప్సర్



**తూప్రాన్, వెలుతురు మే,26:**
తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను సోమవారం ఉదయం సుష్మా హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ సింహ నేతృత్వంలో విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అత్యంత నిష్ణాతులైన మల్టి సూపర్ స్పెషాలిటీ వైద్యులను ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి ప్రామాణికమైన వైద్యం అందించే విధంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగులకు అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించి మరింత మెరుగైన చికిత్స కోసం రీ ఎక్స్పర్ట్ ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి సంపూర్ణ ఆరోగ్యం కోసం తమ సంస్థ సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, తోపాటు రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ ఈ-క్లినిక్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఆనంద్ బాబు, విశ్వశాంతిరెడ్డి, హర్ష, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## కలుసుకుందాం- కలిసి నడుద్దాం

- డాక్టర్ బండి సాయన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు గోపా



**మెదక్ వెలుతురు మే 26:**
ఆదివారం ఉదయం 10.30 గంటలకు మెదక్ జిల్లా గోపా కమిటీ సర్వ సభ్య సమావేశం బైరయ్య కాంప్లెక్స్, పెట్రోల్ బంక్ దగ్గర, పిల్లి కొటాల్, చేగుంట రోడ్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా గత అడహక్ కమిటీ కన్వీనర్ కొండన్ సుభాష్ చందర్ గౌడ్ అధ్యక్షులు గా వ్యవహరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ హాజరై మాట్లాడుతూ గోపా ను రైలు ఇంజన్ తో పోల్చుతూ ఏ విధంగా రైలు ఇంజన్ అన్ని బోగీలను కలుపుకుని ఎలాంటి అవరోధాలు లెక్క చేయకుండా సురక్షితంగా గమ్య స్థానం చేర్చుతుందో అలాగే "గోపా" కూడా గౌడ జాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచుతూ జాతి మొత్తాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్ళడానికి దోహదం చేస్తుంది అని వివరిస్తూ, ఒకరితో మరొకరి కి పరిచయాలు పెంచుతూ మనలను ఏకం చేసే మహోన్నతమైన వేదిక అని వివరించడం జరిగినది. అలాగే ఈరోజు గౌడ్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( గోపా ) మెదక్ జిల్లా శాశ్వత నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నికల్లో మెదక్ జిల్లా కమిటీ తరపున డాక్టర్ మండల పెంటా గౌడ్ ను రాష్ట్ర కమిటీ లోకి తీసుకోవడం జరిగినది. జిల్లా కమిటీ లో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖులు: జిల్లా అధ్యక్షులు గా కొండన్ సుభాష్ చంద్రా గౌడ్, ప్రధాన కార్యదర్శి గా శెగ్గరి వెంకట క్రిష్ణా గౌడ్, కోశాధికారిగా కొండ శంతన్ గౌడ్, ఉపాధ్యక్షులు గా, గూడూరి శంకర్ గౌడ్, దొంతి ప్రసన్నకుమార్ గౌడ్, డాక్టర్ కందునూరి బిక్షపతి గౌడ్, రాజు గౌడ్, శివనూరి శోభన్ గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా: యాడారం రాములు గౌడ్, అక్కంగారి రవిందర్ గౌడ్, ఆరెళ్ళ అరవింద్ గౌడ్, శిల్పాశెట్టి గంగాధర్ గౌడ్ లు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు: యాదగిరి గౌడ్, మంగా భూషన్ గౌడ్, సిద్ధి రాములు గౌడ్, మదునాల స్వామి గౌడ్, కన్న పురం క్రిష్ణ గౌడ్ లు ఎన్నిక కావడం జరిగినది.

## జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి


- జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూర్ గూడూషా



**మదనాపూర్ వెలుతురు మే 26:**
వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూర్ గూడూషా విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం మదనాపూర్ మండల కేంద్రంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,జనభేరి సభలో జిల్లాలోని అన్ని మండలాల సమస్యలను ప్రస్తావిస్తామన్నారు జిల్లాలోని అన్ని మండలాల నుంచి అధికసంఖ్యలో తరలివచ్చి రాచాల యుగంధర్ అన్నకు మద్దతు పలకాలని కోరారు జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహీందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహీత పాండు ను సన్మానించిన బీసీ నాయకులు కొల్లూరి శంకర్, జక్కే వీరస్వామిగౌడ్

- నా మిత్రుడికి అవార్డు రావటం చాలా గర్వంగా ఉంది
- అణగారిన వర్గాల హక్కుల కొరకు పోరాటం చేసిన బత్తుల పాండు



**జమ్మికుంట వెలుతురు మే 26:**
ఆదివారం రోజున జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో దళితరత్న అవార్డు గ్రహిత బత్తుల పాండును బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట అధ్యక్షులు కొల్లూరి శంకర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొల్లూరి శంకర్ మాట్లాడుతు అణగారిన వర్గాల గోతుంక బత్తుల పాండు అని కొనియాడారు. అనంతరం జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు నా మిత్రుడు నాలో చైతన్యం నింపి నాకు సామాజిక ఉద్యమ ఓనమాలు నేర్పి నిఖార్సయిన ఉద్యమ కారునిగా తీర్చిదిద్ది నాకు ఉద్యమ నేపద్యాన్ని అందించిన నా గురు సామానులు బత్తుల పాండు కు దళిత రత్న అవార్డు రావటం నాకు గర్వ కారణం అని వీరస్వామిగౌడ్ అన్నారు. ఈ రోజు నా గౌడ జాతిని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోయి సేవ చేసే అవకాశం కల్పించి ఈ ప్రాంత బహుజన ఉద్యమానికి కారకుడు బత్తుల పాండు అని వీరస్వామిగౌడ్ అన్నారు. తన ఆశయ సాధన సర్వాయి పాపన్న అంబేత్కర్ కాన్షిరాం కొరకు పాటు పడుతు ముందుకు పోతన్నానని వీరస్వామిగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాపన్న మోకుదెబ్బ రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ జమ్మికుంట మండల కార్యదర్శి జక్కే రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం కార్పోరేటర్‌పై కేసు

**హైదరాబాద్,మే26( వెలుతురు):**
ఆర్థిక లావాదేవీల్లో జోక్యం చేసుకొని బెదిరించారంటూ జీహెచ్ఎంసీ పరిధిలోని సూరారం కార్పొరేటర్ సత్యనారాయణపై కేసు నమోదైంది. కోర్టు అనుమతితో ఆయనపై కేసు నమోదు చేసినట్లు– పోలీసులు వెల్లడించారు. ఇల్లు అమ్మిన డబ్బులు ఇవ్వాలంటూ అంజన్ గౌడ్ అనే వ్యక్తిని కార్పొరేటర్ బెదిరించినట్లు– ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అంజన్ గౌడ్ మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించాడు. అంజన్ గౌడ్‌ను కాపాడిన పోలీసులు కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

## తెలంగాణ రాష్ట్ర సాధనలో టిజేఎఫ్ కీలక భూమిక పోషించింది

***టీజేఎఫ్ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు***



**కూకట్పల్లి మే 26 వెలుతురు:**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఏకైక నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆదివారం టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయా సాగర్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో అల్లం నారాయణ నేతృత్వంలో ఆవిర్భవించిన జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర ఆకాంక్ష సకారం అయ్యేవరకు అన్ని రాజకీయ శక్తులను , ప్రజా సంఘాలను, వివిధ వర్గాలను , ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన తర్వాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి 50 కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంక్షేమానికిఎంతగానో కృషి చేసిందన్నారు. అదేవిధంగా అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాస్కర చారి, ఆనంద్ రావు, బొమ్మ గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి




**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 26**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని రామన్నపేట మండలంలోని పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచకొండ సుధారాణి అన్నారు. గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ వద్ద పీ.టీ.ఎమ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎమ్ సుధారాణి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. యోగా, కరాటే, ఆటపాటల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని మానసికంగా, శారీరకంగా పిల్లలు అభివృద్ధి చెందాలంటే మరియూ తమ పిల్లల మంచి భవిష్యత్తుకు గట్టి పునాది ఉండాలంటే తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో,ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంగన్ వాడీ టీచర్లు టీ. సంధ్యారాణి, ఈ ధనమ్మ, నర్సింహ, తల్లిదండ్రులు, విద్యారులు,పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు ఎంపీ యుపిఎస్ పల్లివాడ రామన్నపేట.

## చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ మే 26 :**

నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహాహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన, గీతా పారాయణం లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమం అనంతరం గుజ్జేరి పూర్ణచందర్ మధు వాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## జూన్ 2 వరకు కనీస వేతన చట్ట సవరణ చేయాలి...

- **లేని పక్షంలో కార్మికుల చలో కలెక్టరేట్ ..**
- **బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్**

**కరీంనగర్ వెలుతురు మే 26:**



తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ రెండు లోపు కనీస వేతన చట్ట సవరణ చేపట్టాలని, లేనిపక్షంలో కార్మికుల తో కలిసి చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు . కరీంనగర్లోని బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న హైదరాబాద్ లో జరిగిన బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కార్మికుల సంక్షేమం కోసం కొన్ని తీర్మానాలను ఆమోదించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగాగత 18 సం,,లు గా పెండింగ్ లో ఉన్న కనీస వేతన చట్ట సవరణ చేసి తక్షణమే గెటిట్ పాస్ చేయాలని, ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియూ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ఈ ఎస్ ఐఎస్ సెంటర్ లో మందుల కొరతలేకుండాచూడాలనీ, అంగన్వాడీ, ఆశా, మిడ్-డే- మీల్స్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలనీ, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనే అంశాలపై తీర్మానం చేసినట్టు వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నాయకులు కర్ణకంటి సత్యం, మొగిలిపాళెం తిరుపతి, రేణికుంట శంకర్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో 22 వేల 20 మంది రైతుల ఖాతాలలో
# 218 కోట్ల రూపాయల జమ

***జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్***

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 26**



మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 22 వేల 20 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 57 వేల 710 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 218 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 131 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యంను కరీంనగర్ లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 26**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నర్వాయిపేట గ్రామానికి చెందిన జాడిశంకర్ మండలంలోని మెట్పల్లి శివారులో తనకు గల పట్టా భూమి వేరొకరి పేరిట చూపుతోందని, సవరించి తన పేరిట మార్పు చేసి పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి



చెందిన బోయిన రవీందర్, నెన్నెల మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన దుగుట రాజేశ్వరి తమ ప్రాంతంలో మీ-సేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మీ-సేవా కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం ఇంధన్పల్లి గ్రామానికి చెందిన లసెట్టి గంగవ్వ గ్రామ శివారులో తనకు గల భూమికి సంబంధించి హద్దులు నిర్ధారించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ నాయక్ గూడెంకు చెందిన మంగ శారద తనకు గ్రామ శివారులో ఉన్న భూమి రాళ్లవాగు ఎడమ కాలువలో పోయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన అలం మహేందర్ తనకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద బోరు, మోటార్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు వచ్చాయని, అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 26**



మండలం నీర్నంల గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు మురళి గౌడ్ రోజువారీగా తన తాళ్ల పనిని పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వస్తుండగా సాయంత్రం సమయంలో మార్కెట్ దగ్గర (నీర్నంల గ్రామంలో) ఎదురుగా వస్తున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టడం వలన, అతనికి తీవ్ర గాయాలు అయినట్టు స్థానికులు తెలిపినారు. ప్రథమ చికిత్స కోసం 108 వాహనం ద్వారా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అతనికి, తీవ్ర గాయాల వలన హైదరాబాద్ కు తరలించినట్లు స్థానికులు తెలిపినారు. తాను కష్టం చేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితుల్లో మురళి గౌడ్ కు ఈ విధంగా కావడం చాలా బాధాకరమైన విషయం అని ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని, గ్రామ ప్రజలు తెలిపినారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- **25 సంవత్సరాల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు....**




**గోదావరిఖని, 26 మే 2025: వెలుతురు:**

గోదావరిఖనిలోని సెక్రెడ్ హార్ట్ హై స్కూల్ 2000 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 25 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో ఉద్యోగాలు,వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవన స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగాగడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానంచేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**ఇనుగుర్తి వెలుతురు మే 26:**

మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1999-2000 సంవత్సరంలో 10 వ,తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఎన్నాళ్ళ కెన్నేళ్ళకు చదువులమ్మ ఒడిలో మళ్లీ కలుసుకున్నామంటూ ఆనందంతో మురిసిపోయారు. గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. తమకు బోధించిన ఉపాధ్యాయులకు పాద నమస్కారం చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు కన్న సాంబయ్య,కొయ్యడి శ్రీనివాస్, నారాయణ,రెహమాన్, పూర్వ విద్యార్థులు మునిగంటి రామకృష్ణ,బొమ్మెర కేదారి గౌడ్, మధ్యలో కరుణాకర్ గౌడ్,వీరేష్, బైరు మురళి గౌడ్,బండారి జంపయ్య గౌడ్, కిరణ్,ముత్యాల సంపత్,దేవేందర్, విజయ్,సురేష్, అనిత,మధులత,మహేశ్వరి,గీత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా కమిటీ ప్రధాన

### కార్యదర్శిగా బిందియా జైస్వాల్, ఉపాధ్యక్షులు గా కె. సుజాత

**హైదరాబాద్ వెలుతురు మే 26:**



బిండియా జైస్వాల్, జనరల్ సెక్రటరీ



కె. సుజాత, వైస్ ప్రెసిడెంట్

ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆదివారం రోజున ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శిగా బిందియా జైస్వాల్, కార్యనిర్వాహక కార్యదర్శి గా పూర్ణిమ, మరియు వైస్ ప్రెసిడెంట్ గా సుజాత ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఆదివారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో వీరికి నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సునీత మరియు సీనియర్ నాయకులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 26**



జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద లతో కలిసి హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చెన్నూర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా ప్రయోజనక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ, అమృత్ 2.0 పథకాల ద్వారా శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను ఇంటింటి నుండి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. ఆస్తి పన్ను వసూలు ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా శాఖ అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ండాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ విభాగం అధికారులు తమకు కేటాయించిన అభివృద్ధి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గోవులను అక్రమంగా తరలించే వారిపై దృష్టి సారించండి...

*ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్...*



**కరీంనగర్ వెలుతురు మే 26:**

కరీంనగర్ జిల్లాలో బక్రీద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించే అవకాశం ఉందని, విచ్చలవిడిగ గోవులను వధించే వారిపై , క్రయవిక్రయాలు జరిపే వారిపై తగిన నిఘా ఉంచాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రాబోయే బక్రీద్ సందర్భంగా గోవులు, దూడలను పశు వైద్యుల , మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండా, గోవుల ఆరోగ్య పరిస్థితి సమీక్షించకుండానే అక్రమంగా పశువులను వధించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా గో దళారులు, గోమాంసవ్యాపారులు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా పశువులను బలిస్తున్నారని పేర్కొన్నారు. గోవదపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడంలేదని, దీంతో ఈ వ్యాపారం చేసేవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి, అక్రమంగా గోవులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సోమిడి వేణు ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు.

## ఆదర్శ బస్తీలో యేండ్లు గా ఉన్న వర్షపు నీరు సమస్యను పరిష్కారం



**హైదరాబాద్ వెలుతురు మే 26:**

సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లో ని ఆదర్శ బస్తీలో గత ఎన్నో ఏళ్లుగా ఉంటున్న స్థానికులు వర్షాకాలం రాగానే వర్షపు నీరుతో ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యను గుర్తించిన హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దీని మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఈరోజు రీ మోడలింగ్ ఆఫ్ డ్రైన్ వాటర్ పైప్ లైన్ మరియు ప్రెషర్ పంప్ పనులను ప్రారంభించడం జరిగింది. దీనివల్ల వచ్చే వర్షాకాలంలో ఆదర్శ బస్సులో నీళ్లు నిలువకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉంటుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నయీమ్, స్థానిక నాయకులు ఓం ప్రకాష్,శ్రీహరి, అజార్, అయూబ్, ఫసి, ఫారుక్, బిందియా, అఖిల్, సాయి కిరణ్, మహేష్, ప్రియ రాజ్, పూర్ణచందర్, ప్రభాకర్ గౌడ్, రాజేంద్రప్రసాద్, సంజీవరెడ్డి, రమేష్, జైస్వాల్, సాయి, మోసిన్, అభిషేక్, సందీప్, హితేష్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్





**మునుగోడు వెలుతురు మే 26:**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాల్లో భాగంగా నేడు మునుగోడు మరియు గూడపూర్ నందు 1104 యూనియన్ 1104 అరుణ పతాకాన్ని యన్. వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గారి ఆధ్వర్యంలో నింగికి ఎగరేసి అత్యంత ఘనంగా అంబురాన్ని అంటే సంబురాలు నడుమ మేడే వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ నిరంతరం కార్మికుల శ్రేయస్సుకోసం పాటుపడుతూ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండా కార్మిక శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక యూనియన్ 1104 అని తెలియజేసినారు. తదనంతరం మునుగోడు లోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు మునుగోడు సబ్ డివిజన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు టి శ్రీనివాస్, నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు పురం రాంబాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు పివి. శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఆర్.బాలు, జాయింట్ సెక్రెటరీ శ్రీ. ఐయూబ్ పాషా, కోశాధికారి ఎండీ. షరీఫ్ బాద్, కంపెనీ నాయకులు బి ముత్తయ్య మరియు సబ్ డివిజన్ లీడర్ సెక్షన్ లీడర్స్ పాల్గొన్నారు. తదనంతరం మునుగోడు సబ్ డివిజన్ లీడర్ గా కే.అశోక్, మునుగోడు సెక్షన్ లీడర్ గా ఏ. రమేష్, చండూర్ సెక్షన్ లీడర్ గా శ ఎండీ. శేజ్జు పాష, గట్టుప్పల్ సెక్షన్ లీడర్ గా రొయ్య యాదయ్య, సబ్-%జు=ూ% సెక్షన్ లీడర్గా శ్రీ జి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. 1104 యూనియన్ జిందాబాద్

# కలలో కూడా అనుకోలేదు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని..

- సార్ .. సిఎం గారిని తీసుకొని మీరు రావాలి మా గృహ ప్రవేశానికి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ముఖాముఖి
- లబ్ధిదారులే నిర్మాణకర్తలు
- ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు





**హైదరాబాద్ వెలుతురు మే 26:**



"ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కలలో కూడా అనుకోలేదు. 10 -15 సంవత్సరాల నుంచి గుడిసెలు, రేకుల షెడ్డుల్లోనే ఉంటున్నాం. పిల్లలు పెద్ద అవుతున్నారు. సరిపోవడం లేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుంటున్నాం. ఎన్నో ఏండ్ల నుంచి కిరాయి ఇంట్లో ఉంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది. స్లాబ్ వేసుకున్నాం. నాలుగు లక్షల రూపాయిలు ఇచ్చారు. కొద్దిరోజుల్లో ఇంటి పనులు పూర్తిచేసుకుంటాం. మా గృహ ప్రవేశానికి సిఎం రేవంత్ రెడ్డి సార్‌ను తీసుకొని మీరు రావాలి సార్.. మీరు వస్తే జొన్న రొట్టెలు పెడతాం యాటను కూడా కోస్తాం.. రేవంత్ రెడ్డి సార్ మీరందరరూ తినే సన్నబియ్యం మాకు కూడా ఇస్తుండు. ఆ బియ్యంతో భోజనం పెడతాం." "ఇది రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మనోగతం"..

సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయం నుంచి ఇందిరమ్మ లబ్ధిదారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గంటన్నర పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్ధిదారుల వ్యక్తం చేసిన మనోగతం..

**ఖమ్మం జిల్లా- ఉమ**

ఇందిరమ్మ ఇల్లు వచ్చింది .. చాలా సంతోషంగా ఉంది. బేస్‌మెంట్ , గోడలకు ఇప్పటి వరకు రూ.2 లక్షలు ఇచ్చారు. స్లాబ్ కూడా వేశాము. సొంత ఇల్లు ఉండాలన్న మా కోరికను రేవంత్ రెడ్డి సార్ తీర్చారు.



**లక్ష్మి కొడంగల్ బొమ్మరాస్ పేట మండలం నాగిరెడ్డి పల్లి గ్రామం**

ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డాం. రేవంత్ రెడ్డి సార్ ఇల్లిచ్చిండు. మీరు డబ్బులిస్తున్నారు. ఇవాళ కూడా స్లాబ్‌కు రూ. 2 లక్షలు వచ్చినయ్. రేవంత్‌రెడ్డి సార్ ను తీసుకొని మీరు గృహ ప్రవేశానికి రావాలి సార్. యాటను కోస్తా , సిఎం సార్ ఇస్తున్న సన్నబియ్యంతో భోజనం పెడ్తా. తప్పకుండా రావాలి సార్

**సుభావతి - నిర్మల్ జిల్లా**

కలలో కూడా ఇల్లు వస్తుందనుకోలేదు. ఇద్దరు పిల్లలు .ఆడపిల్లను లా చదివిస్తున్నా. మగ పిల్లాడ్ని బిటెక్ చదివిస్తున్నా. గుడిసెలో ఉంటున్నాం. ఆ రేవంత్ రెడ్డి సార్ దేవుడిలా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిండు. ఆ ఇంటికి మీరు వచ్చి రిబ్బన్ కట్ చేయాలి.

**లబ్ధిదారులే నిర్మాణకర్తలు**

**ఇప్పటి వరకు రూ. 68 కోట్లు దాటిన చెల్లింపులు**

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు చురుకుగా సాగుతున్నాయని త్వరలో గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటారని పేదింటి ఆడపడుచుల ఆహ్వానాన్ని స్వీకరించి




వీలైన చోట్ల గృహ ప్రవేశానికి వెళ్తానని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఈనెల 19వ తేదీ నుంచి ఈ వారానికి సంబంధించి లబ్ధిదారులకు 14.44 కోట్ల రూపాయిలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇండ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు ఇందులో 7,824 ఇండ్లు బేస్‌మెంట్, 895 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో 64 ఇండ్లు శ్లాబ్ ల వరకు పూర్తయ్యాయని తెలిపారు.

గత ప్రభుత్వం చేసిన ఆరిక విధ్వంసం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్ధిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం

రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయిన 5,682 ఇండ్లకు లక్ష చొప్పున రూ. 56.82 కోట్లు, గోడలు పూర్తి అయిన 497 ఇండ్లకు రూ. 2లక్షల చొప్పున రూ. 9.94 కోట్లు, స్లాబు పూర్తయిన 33 ఇండ్లకు 4లక్షల చొప్పున రూ. 1.32 కోట్లు విడుదల చేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ. 68.08 కోట్లు అందజేశామని తెలిపారు

గత సోమవారం మే 19 తేదీనాటికి బేస్మెంట్ పూర్తయిన 5140 ఇండ్లకు రూ. 51.40 కోట్లు అందజేశామని, ఈరోజున 1072 ఇండ్లకు రూ. 10.72 కోట్లు విడుదల చేశామన్నారు. దీంతో ఇంతవరకు బేస్మెంట్ పూర్తయిన 6212 ఇండ్లకు రూ.62.12 కోట్ల రూపాయిలను లబ్ధిదారులకు అందజేశామన్నారు.

గోడలు పూర్తయిన ఇండ్లకు సంబంధించి గత సోమవారం వరకు 224 ఇండ్లకు రూ.2.24 కోట్లు విడుదల చేయగా ఈరోజు 306 ఇండ్లకు రూ. 3.06 కోట్లు విడుదల చేశామన్నారు.

స్లాబులు పూర్తయిన 33 ఇండ్లకు ఈ రోజున చ రూ. 0.66 కోట్లు విడుదల చేశామని తెలిపారు.

ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ ఉంటుందేతప్ప నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదు. లబ్ధిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్ధిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్ధిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.





నల్గొండ జిల్లా, కనగల్ మండలం, తెలకంటి గూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు





జనగామ జిల్లా, లింగాలఘనపురం మండలం, కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు









మహబూబ్‌నగర్ రూరల్ మండలం, పోతన్ పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు

# టాలీవుడ్ పెద్దలు రాజకీయం



హైదరాబాద్, మే26( వెలుతురు):
టాలీవుడ్ పెద్దల తీరుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తికి గురయ్యారు. గత ప్రభుత్వం ఎంత వేధించినా.. ప్రస్తుత ప్రభుత్వం టాలీవుడ్ సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా ఉంది. ఎలాంటి ప్రతిపాదన వచ్చినా అంగీకారం తెలియచేస్తోంది. అయినప్పటికీ టాలీవుడ్ ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల పట్ల వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదమవుతోంది. సినీ పరిశ్రమ వైపు నుంచి కుట్రలు చేయడానికి కూడా వెనుకాడటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం సినీ పరిశ్రమను చూసే విధానం కూడా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీనంతటికి కారణం సినీ పరిశ్రమ పెద్దలే. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో టాలీవుడ్ చాలా సమస్యలు ఎదుర్కొంది. మినిమం టిక్కెట్ రేటును పది రూపాయలుగా ఖరారు చేశారు. అక్కడి నుంచి మెగాస్టార్ చిరంజీవి చేతులు జోడించి జగన్ ను వేడుకునే వరకు.. టాలీవుడ్ అనేక అవమానాలు ఎదుర్కొంది. టిక్కెట్ రేట్లు పెంచాలంటే.. హీరోలు వచ్చి వ్యక్తిగతంగా కలిసి దండాలు పెట్టకుని వెళ్లాల్సిన అవసరం ఉండేదన్న విమర్శలు వచ్చాయి. చివరికి టిక్కెట్ రేట్లను పెంచడానికి అనేక షరతులు పెట్టారు. వ్యక్తిగతంగా వచ్చి కలిస్తేనే టిక్కెట్ రేట్లు పెంచుకోవడానికి జీవోలు వచ్చేవి.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సినీ పరిశ్రమకు ప్రోత్సాహం లభిస్తోంది. ఇండస్ట్రీ గుర్తింపు ఇవ్వాలని కూడా ప్రభుత్వం టాలీవుడ్ పెద్దలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొంత మంది టాలీవుడ్ పెద్దలు పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. అప్పటి నుంచి సినీ పరిశ్రమకు సంబంధించి ఎలాంటి అవసరాన్ని అయినా ప్రభుత్వం పరిష్కరిస్తోంది. టిక్కెట్ రేట్ల పెంపుదల జీవోలు ఇస్తోంది. షూటింగ్‌లకు అనుమతుల విషయంలో ఆలస్యం కావడం లేదు. స్వయంగా టాలీవుడ్ అగ్రహీరో డిప్యూటీ సీఎంగా ఉండటంతో సమస్యలు ఉండవనుకున్నారు. కానీ ఇప్పుడు కొంత మంది డిప్యూటీ సీఎం సినిమాకే టార్గెట్ చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. థియేటర్లు యజమానుల చేతుల్లో లేవు. నలుగురు చేతుల్లోనే ఉన్నాయి. ఇప్పుడు ఆ నలుగురు కలిసి థియేటర్లు మూసేద్దామని ప్లాన్ చేశారు. అది కూడా పవన్ సినిమా ఎదురుగా ఉన్న సమయంలో. దీంతో కుట్రలేమిటో అర్థమైపోయింది. టాలీవుడ్ మీద గత ప్రభుత్వం కుట్రలు చేస్తూంటే.. ఈ ప్రభుత్వంపై టాలీవుడ్ పెద్దలే కుట్రలు చేస్తున్నారన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై స్పష్టమైన అవగాహన ఉండటంతో పవన్ కళ్యాణ్ కూడా అసహనానికి గురవుతున్నారని అంటున్నారు. అందుకే తమకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనుకున్నారని ఆయన నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు. థియేటర్ల విషయంలో చర్యలకు పవన్ సిద్ధమయ్యారు. ఇప్పటి వరకూ టాలీవుడ్ పెద్దలంతా కలిసి చంద్రబాబును కలవకపోవడంతో వారి ఇంటెన్షన్ ఏమిటో తెలిసిపోతుందని అంటున్నారు. ఏపీ ప్రభుత్వం పట్ల సినిమా పెద్దలు వ్యవహరిస్తున్న తీరు చూసిన తర్వాత చాలా మంది.. జగన్ లా ఉంటేనే సినిమావాళ్లకు తిక్క కుదురుతుందని మంచిగా ఉంటే ఇలాగే రాజకీయ కుట్రల్లో భాగమవుతూంటారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇండస్ట్రీ మొత్తం నలుగురి చేతుల్లో ఉందని..వారంతా కలిసి ఈ పనులు చేస్తున్నారని అంటున్నారు. టాలీవుడ్ నిర్మాతలు అడిగినట్లు టికెట్ రేట్స్ పెంచుతూ... అడిగినన్ని షోలకు అనుమతులు ఇవ్వడంలో పవన్ కళ్యాణ్ ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా ముందుకు వెళుతుంటే... ఆయన సినిమా విడుదల సమయంలో అడ్డంకులు సృష్టించడం పట్ల ఘాటుగా స్పందించారు. టాలీవుడ్ ఇచ్చిన రిటర్న్ గిఫ్టును స్వీకరించినట్లు తెలిపారు. అలాగే, థాంక్స్ చెప్పారు. ఇప్పటినుంచి వ్యక్తిగత హోదాలో వచ్చే టాలీవుడ్ నిర్మాతలను కలిసేది లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎటువంటి చర్చలకు తావు లేదని స్పష్టం చేశారు. సంబంధిత విభాగం ప్రతినిధులతోనే చర్చిస్తామని వివరించారు. సినిమా రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక పాలసీ తీసుకు రావాలని పవన్ కళ్యాణ్ డిసైడ్ అయ్యారు. థియేటర్ల ఆదాయం, వాటి వసతుల మీద నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఒక గ్రూపుగా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతో పాటు ప్రేక్షకులు పెడుతున్న టికెట్ రేటు, అందుకు పొందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాలను సంబంధిత అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే చర్చించారు" అని ఏపీ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. థియేటర్ల లీజుకు తీసుకున్న వ్యక్తుల నుంచి పన్ను క్రమంగా వస్తుందా? టికెట్ రేట్స్ పెంచినప్పుడు అందుకు తగ్గట్టుగా పన్ను కట్టారా? లేదా? అనేది చూడమని ఆదేశించారు. పార్కింగ్ ఫీజ్ నుంచి పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ వరకు ఎక్కువ రేటుకు అమ్మడం పట్ల అధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించారు.

## ముంబైలో జడివానతో అతలాకుతలం

● 107 సంవత్సరాల రికార్డు బ్రేక్



ముంబై, మే26( వెలుతురు):
ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లు-గా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు- వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు- ప్రాంతాలతో పాటు- రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు- వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.

## పాక్‌కు గూఢచర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

● ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఎ




న్యూఢిల్లీ, మే26( వెలుతురు):
పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

## జూన్ 2 నుంచి కొత్త రెవెన్యూ..




హైదరాబాద్, మే26( వెలుతురు):
గతంలో రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో), గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ)లు ఉండేవారు. వీరు భూములకు సంబంధించిన క్షేత్రస్థాయి రికార్డులను నిర్వహించేవారు. అలాగే పలు ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించేవారు. అయితే.. ఆ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ సిబ్బందిని ఇతర శాఖలకు బదలాయించి బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత ప్రభుత్వం.. గతంలో వీఆర్వో, వీఆర్వోలుగా పనిచేసిన అనుభవం ఉన్న వారికి జీపీవోలుగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు దరఖాస్తులు స్వీకరించడా(గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసే నాటికి.. వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేస్తూ ఉండేవారు. రెవెన్యూ వ్యవస్థ రద్దు చేయడంతో వారిని ఇతర శాఖలకు సర్దుబాటు చేశారు.వీరిలో.ఇంటర్ విద్యార్హతతో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారు, డిగ్రీ విద్యార్హతతో నేరుగా జీపీవోల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అధికారులు.. కొందరిని రాత పరీక్షకు అర్హులుగా నిర్ణయించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జూన్ 2నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో జీపీవోలుగా సేవలు అందించనున్నారు.రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున నియమించాల్సి ఉండగా.. పరీక్షలకు కొందరు మాత్రమే అర్హత సాధించారు. ఇందులో ఎంత మంది ఉత్తీర్ణత సాధిస్తారో వారిని నియమించి.. మిగిలిన వారి కోసం ప్రభుత్వ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలున్నాయి.గ్రామస్థాయిలో అధికారులను నియమిస్తే.. పరిపాలన మెరుగుపడే అవకాశాలు ఉంటాయని భావించిన ప్రభుత్వం.. గ్రామ పాలన అధికారి వ్యవస్థను తెరపైకి తెచ్చింది.జీపీవోలతో గ్రామాల్లో రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూమికి సంబంధించిన పట్టాలు, రికార్డుల నిర్వహణ, భూముల సరిహద్దుల వివాదాల పరిష్కరించేందుకు వీరు ఉన్నతాధికారులకు సహాయపడనున్నారు.భూ ఆక్రమణలతో పాటు అనధికార విక్రయాలపై చర్యలు తీసుకునేందుకు, ప్రభుత్వ భూముల రక్షణకు ఈ అధికారిక వ్యవస్థను పట్టాలు ఎక్కించడానికి రేవంత్ సర్కారు నిర్ణయం తీసుకుంది.జనవరిలోనే దరఖాస్తులు స్వీకరించామని.. రాత పరీక్ష నిర్వహించనున్నామని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మిగిలిన పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

# ఆ నలుగురిపైనే చర్చ అంతా...



హైదరాబాద్, మే26( వెలుతురు):
తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రొడ్యూస్ చేయడం నుంచి ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ వరకు అన్ని రంగాల్లో ఉన్న నిర్మాతలు కొందరు ఉన్నారు. అయితే... సురేష్ బాబు, అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ – ఈ నలుగురు మిగతా నిర్మాతలకు చాలా అందనంత ఎత్తులో ఉన్నారు.సురేష్ బాబు చేతిలో రామానాయుడు స్టూడియో ఉంది. ఫిల్మ్ షూటింగ్స్ అండ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ అందులో చేసుకోవచ్చు. 'మిస్ ఇండియా' సినిమాలో కీర్తీ సురేష్ రెస్టారెంట్ పెడతారు కదా... అమెరికాలో! ఆ సెట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో వేశారు. 'టాక్సీవాలా'లో విజయ్ దేవరకొండ గ్యారేజ్ సెట్ కూడా సేమ్ ప్లేస్‌లో వేశారు. ఎన్నో సినిమాల్లో బస్ స్టాప్ సీన్స్ రామానాయుడులో తీశారు. అక్కడ ప్రివ్యూ థియేటర్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ చేసుకోవడానికి అవసరమైన సరంజామా ఉంది. సురేష్ బాబు దగ్గర డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థతో పాటు లీజుకు తీసుకున్న థియేటర్లు ఉన్నాయి.ఏషియన్ సునీల్ విషయానికి వస్తే... మహేష్ బాబు (ఏఎంబీ), అల్లు అర్జున్ (ఏఏఏ) వంటి స్టార్ హీరోల భాగస్వామ్యంతో మల్టీప్లెక్సులు స్టార్ట్ చేశారు. రవితేజతో వనస్థలిపురంలో ఒక మల్టీప్లెక్స్ కడుతున్నారు. మరికొంత మంది హీరోలతో అటువంటి వెంచర్స్ (మల్టీప్లెక్స్‌లు) ప్లాన్ చేశారు. ఎగ్జిబిషన్ సెక్టార్‌లో ఏషియన్‌కు బలమైన వ్యవస్థ ఉంది. గతంలో తెర వెనుక ఉన్న ఏషియన్ సునీల్, కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలోనూ అడుగు పెట్టారు. నాగచైతన్యతో 'లవ్ స్టోరీ', నాగార్జునతో 'ది ఘోస్ట్' తీశారు. ఇప్పుడు ధనుష్ – నాగార్జున 'కుబేర' తీస్తున్నారు.మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, అగ్ర నిర్మాత 'దిల్' రాజు గురించి చెప్పాల్సిన అవసరం లేదు... భారీ బడ్జెట్ ఫిలిమ్స్ నుంచి కాన్సెప్ట్ %c% కంటెంట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ వరకు అన్నీ చేస్తున్నారు. ఇద్దరికీ డిస్ట్రిబ్యూషన్‌లో బలమైన నెట్వర్క్ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోలెడు థియేటర్లు వాళ్ళ చేతుల్లో ఉన్నాయి.టాలీవుడ్ ఇండస్ట్రీలో 'ఆ నలుగురు' అంటే వినిపించేది వీళ్ళ పేర్లే. గతంలో నట్టి కుమార్ వంటి నిర్మాతలు 'ఆ నలుగురు' థియేటర్లను తమ గుప్పెట్లో పెట్టుకుని చిన్న సినిమాలకు ఇవ్వడం లేదని ఆరోపణలు చేసిన రోజులు ఉన్నాయి. అయితే చిన్న సినిమాలకు థియేటర్లు ఇచ్చినా ప్రేక్షకులు రావడం లేదని అగ్ర నిర్మాతలు చెబితే సమంజసం అనిపించింది కనుక ఎక్కువ విమర్శలు రాలేదు. నట్టి కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం కలగలేదు. ఇప్పుడు ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమా విడుదలకు అడ్డుపడుతున్నారనే ప్రచారం మొదలైంది. దాంతో ఇప్పుడు ఈ వ్యవహారం వేడెక్కింది.డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో 'దిల్' రాజు, అల్లు అరవింద్, ఏషియన్ సునీల్, సురేష్ బాబు కొన్నేళ్లుగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. వాళ్ళ దగ్గర ఎక్కువ థియేటర్లు ఉన్నాయి. సొంతంగా కట్టుకున్నవి కొన్ని అయితే... లీజుకు తీసుకుని మెయింటెన్ చేస్తున్నవి మరికొన్ని, ఇప్పుడు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉండటం లేదు. కానీ, ఇప్పుడు సురేష్ బాబు – ఏషియన్ సునీల్ కలిసి సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. దిల్ రాజు ఒక్కోసారి వీళ్ళతో కలిసి సినిమాలు కొని విడుదల చేస్తారు. మెజారిటీ తమిళ్ డబ్బింగ్ సినిమాలు రిలీజ్ చేసేది వీళ్ళే. అల్లు అరవింద్ కూడా కొన్ని సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. 'కాంతారా'ను తెలుగులో విడుదల చేసింది ఆయనే. 'జీబీ', 'పొలిమేర 2' వంటి సినిమాల విడుదల వెనుక ఉన్నది ఆయన గీతా ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూషన్. ప్రొడ్యూస్ చేసినవి కావచ్చు... డిస్ట్రిబ్యూట్ చేసేవి కావచ్చు... తమ తమ సినిమాలు థియేటర్లలోకి వచ్చేటప్పుడు ఒక విధంగా, తమ సినిమాలు లేనప్పుడు మరో విధంగా 'ఆ నలుగురు' వ్యవహరిస్తారని పేరుంది. ఏషియన్ సునీల్ ప్రొడ్యూస్ చేస్తున్న 'కుబేర' జూన్ 20న విడుదలకు సిద్ధమైనా... ఆ సినిమాను పక్కన పెడితే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలో తమకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం కోసం మిగతా మిత్రులతో కలిసి థియేటర్స్ బంద్ వ్యవహారాన్ని ముందుకు తెచ్చారని ఇండస్ట్రీలో గుసగుసలు. 'ఆ నలుగురు' వీళ్ళేనని ఎవరూ పైకి చెప్పరని, అది అందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్ అని ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇప్పుడు ఏకంగా ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి నుంచి 'పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు విడుదలకు ముందు థియేటర్లు బంద్ చేయాలని ఆ నలుగురు ఒత్తిడి చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి' అంటూ స్టేట్మెంట్ రావడం గమనార్హం. మరి పవన్ క్యాంపు పేర్కొంటున్న 'ఆ నలుగురు' వీళ్లేనా? కాదా? అనేది తెలియాల్సి ఉంది.

## కరోనా జేఎన్1 వేరియంట్...




హైదరాబాద్, మే26( వెలుతురు):
జేఎన్1 వేరియెంట్ కొవిడ్ –19 వైరస్‌కు సంబంధించిన వేరియెంట్‌లో ఉపవేరియెంట్. ఇది BA.2.86(పిరోలా) నుంచి పుట్టుకొచ్చింది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న ఈ వేరియెంట్ ఇండియాలో కూడా చాలా వేగంగా విస్తరిస్తోంది. విదేశీతంగా కేసులు పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా కేసులు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచనలు చేస్తున్నాయి.గతంలో వ్యాప్తి చెందిన ఒమిక్రాన్ వేరియెంట్ లక్షణాలే ఇందులో కూడా కనిపిస్తాయి. జలుబు, దగ్గు, గొంతునొప్పి, తల తిరగడం, అలసటగా ఉండటం దీని ప్రధాన లక్షణాలు. మరికొందరికి జ్వరం వస్తుంది. వాంతులు విరేచనాలు కూడా అవుతుంటాయి. భోజనం తినాలనే ఆసక్తి ఉండకపోవడం కూడా ఈ వ్యాధి లక్షణం. తల భారంగా ఉంటుంది. ఏ పని చేయాలన్నా సరే ఆసక్తి ఉండదు. ఈ లక్షణాలు వ్యాధి వ్యాప్తి చెందిన వారిలో కనిపిస్తాయి. కానీ నార్మల్‌గానే కనిపిస్తాయి. అయితే వృద్ధులు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిలో ఈ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. వాళ్ళ మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. ఈ వేరియెంట్ గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. దగ్గు తుమ్ముల ద్వారా వైరస్ విస్తరిస్తుంది. ఒకరు వాడిన వస్తువులు పట్టుకున్నా, వారు తిరిగిన చోట తిరిగినా సరే వ్యాధి సోకుతుంది.
ఈ వ్యాధి నుంచి రక్షణ పొందాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి
మాస్కులు ధరించాలి
చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి.
సామాజిక దూరం పాటించాలి
గాలి ధారాళంగా వచ్చే గదుల్లో ఉండాలి.
రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి
వాక్సిన్ తీసుకోవాలి
వైరస్ సోకిన వాళ్ళు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉండాలి, ప్రతి రోజూ ఆక్సిజన్ స్థాయి, ఉష్ణోగ్రతలను పరీక్షించుకోవాలి. లక్షణాలు ఎక్కువగా ఉంటే ఆసుపత్రిలో జాయిన్ అవ్వాలి. %జేఎన్%.1 వేరియెంట్ మిగతా కోవిడ్ వేరియెంట్స్‌తో పోల్చుకుంటే కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది. మిగతా వేరియెంట్స్ వ్యాప్తి కాస్త అస్సలుంగా ఉంటే... ఇది చాలా త్వరగా వ్యాప్తి చెందే సామర్థ్యం కలిగి ఉంటుంది. చాలా మంది లక్షణాలు లేకుండా ఇది సోకుతుంది. మరికొందరికి తేలికపాటి లక్షణాలు ఉంటాయి. దీనిపై టీకాల ప్రభావం తక్కువగా ఉంటుంది. స్పైక్ ప్రోటీన్‌లో ఎక్కువ మ్యూటేషన్లు ఉండటం వల్ల వైరస్‌ను గుర్తించడం శరీరానికి కష్టమవుతుంది. కొన్ని సందర్భాల్లో గుర్తించడానికి అధునాతన జెనోమ్ సీక్వెన్సింగ్ అవసరం అవుతుంది. పది రోజులుగా వివిధ రాష్ట్రాల్లో నమోదు అయిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. కేరళలో దాదాపు 70 కేసులు, మహారాష్ట్రలో 44 కేసులు, తమిళనాడులో 34, ముంబైలో 100కిపైగా కేసులు, ఢిల్లీలో 30కిపైగా కేసులు నమోదు అయ్యాయి.

# కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

*చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు*

**కాళేశ్వరం,మే26( వెలుతురు):**



కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు- చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు- చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉత్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.

# గాజాపై మరోమారు వైమానిక దాడి

- **పాఠశాలపై దాడిలో 40మంది మృత్యువాత**

**న్యూఢిల్లీ,మే 26( వెలుతురు):**

గాజాలో తాజాగా జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులు మరోసారి అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక పాఠశాలపై జరిగిన ఈ దాడి కారణంగా 40 మంది మరణించారు. ఈ దాడి గాజా నగరంలోని ఒక పాఠశాలపై జరిగింది. ఇక్కడ పలు కుటుంబాలు ఆశ్రయం పొందుతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం ఈ పాఠశాలలో హమాస్ కమాండ్ సెంటర్ ఉందని పేర్కొంది. అయితే ఈ వాదనపై స్థానికులు, అంతర్జాతీయ సంస్థలు సందేహం వ్యక్తం చేశాయి. ఈ దాడిలో మరణించిన వారిలో పిల్లలు, మహిళలు కూడా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ దాడి గాజాలోని ఒక రద్దీ ప్రాంతంలో జరిగింది. అక్కడ పాఠశాలలు తరచూ ఆశ్రయ కేంద్రాలుగా ఉన్నాయి. స్థానిక ఆసుపత్రుల నివేదికల ప్రకారం, ఈ దాడిలో 40 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికులలో భయాందోళనలను రేకెత్తించింది. ఎందుకంటే పాఠశాలలు సాధారణంగా సురక్షిత ప్రాంతాలుగా పరిగణించబడతాయి. ఈ దాడి అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించినట్లు- విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే సామాన్య పౌరులు, ముఖ్యంగా పిల్లలు ఈ హింసలో బాధితులయ్యారు.

ఈ ఘటన గాజాలోని జన జీవనాన్ని మరింత దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. ఇది మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. గాజా స్ట్రిప్, దశాబ్దాలుగా ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు కేంద్ర బిందువుగా మారిపోయింది. హమాస్, గాజాను నియంత్రించే సైనిక సంస్థ ఇజ్రాయెల్‌తో దీర్ఘకాల విభేదాలను



కలిగి ఉంది. ఈ విభేదాలు తరచూ హింసాత్మక ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఇందులో ఇజ్రాయెల్ వైమానిక దాడులు, హమాస్ రాకెట్ దాడులు ప్రధానమైనవి. తాజా దాడులు ఒక స్థానిక పాఠశాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఈ ఘర్షణ మరోసారి హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఐక్యరాష్ట్ర సమితిసహా ఇతర మానవ హక్కుల సంస్థలు ఈ దాడిని ఖండించి, దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశాయి. ఈ సమయంలో అనేక మంది సోషల్ మీడియా వేదికగా దాడి చిత్రాలను పంచుకుంటు-న్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య ఘర్షణ దశాబ్దాలుగా కొనసాగుతోంది. గాజా స్ట్రిప్, హమాస్ నియంత్రణలో ఉన్న ప్రాంతం కాగా, ఇజ్రాయెల్ భద్రతా దళాలకు, హమాస్ మధ్య తరచూ ఘర్షణ కేంద్రంగా మారింది.

తాజా దాడులు హమాస్ నుంచి ఇజ్రాయెల్ ప్రతిస్పందనగా నిర్వహించినట్లు- తెలుస్తోంది. ఈ దాడి గాజా ప్రజల జీవన పరిస్థితులపై మరింత ప్రభావం చూపించింది. ఇప్పటికే ఆర్థిక ఆంక్షలు, మౌలిక సదుపాయాల కొరత, నిరంతర హింసతో సతమతమవుతున్న గాజా ప్రజలు, ఈ దాడి వల్ల మరింత బాధలను ఎదుర్కొంటున్నారు.

# బంగ్లాను అమెరికాకు అమ్మే యత్నాలు

## యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా మండిపాటు



**న్యూఢిల్లీ,మే 26( వెలుతురు):**

మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు- వార్తలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

# మహానాడును విజయవంతంచేయాలి

**కడప,మే26( వెలుతురు):**



కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రైల్వేకోడూరు ఇనచార్జ్, కుడా ఛైర్మన ముక్కా రూపానందరెడ్డి పిలుపునిచ్చారు. కడపలో మహానాడు వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానాడు ఏర్పాట్లు- చివరి దశకు చేరుకున్నాయన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గం నుంచి మహానాడుకు పదివేల మంది కార్యకర్తలు తరలి వెళ్లేలా ప్రణాళిక రూపొందించామన్నారు. కడపలో జరిగే టీడీపీ మహానాడును విజయవంతం చేయడంతోపా టు- కడప సత్తాచాటాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.జయనాగేశ్వరరెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మహానాడుకు జనసమీకరణతో పాటు- టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, అబిమానులను చైతన్య పరచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈనెల 29వ తేదీ కడపలో జరుగబోయే మహానాడును సుమారు వెయ్యి వాహనాల్లో 25 వేల మంది జనసమీకరణతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్, ఉమ్మడి కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన ఎర్రగుండ్ల జయప్రకాష్, రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షుడు కట్టాబాలాజీనాయుడు, ఎస్సీ కార్పొరేషన రాష్ట్ర డైరెక్టర్ దుద్యాల అనితదీప్తి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.






# పవన్ కళ్యాణ్ సినిమాలు ఆపే దమ్ము ఎవరికీ లేదు

**మరిహరవీరమల్లు విషయంలో తప్పుగా వెళ్లింది**

**థియేటర్ల బంద్ అన్నది లేనేలేదు**

**మంత్రి దుర్గేశ్‌కు ఇదే విషయం చెప్పా**

**మీడియా సమావేశంలో నిర్మాత దిల్ రాజ్**

పవన్ కళ్యాణ్ సినిమాలు నడవకుండా ఆపే దమ్ము ఎవరికీ లేదని, థియేటర్ల మేసివేత జరగదని నిర్మాత దిల్‌రాజ్ స్పష్టం చేశారు.రెంట్,పర్సెంట్ గొడలవలతో అనవసరంగా థియేటర్ల మూత అంశం ప్రచారం జరిగిందన్నారు. థియేటర్ల వివాదం అంశం మీద అనేక చర్చలు జరుగుతున్న క్రమంలో నిన్న అల్లు అరవింద్ తర్వాత సోమవారం దిల్ రాజు మీడియా ముందుకు వచ్చారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించాం. 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లింది.






పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదు. మంత్రి దుర్గేష్కు ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించా. జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయి. ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని అన్నారు. జూన్, జులై, ఆగస్టు సినిమాలకు కీలక సీజన్. ఈస్ట్ గోదావరిలో ఓ వ్యక్తితో మొదలైన సమస్య తెలంగాణకు ఆపాదించారు. సినిమా వాళ్లకు రెండూ ప్రభుత్వాలు చాలా ముఖ్యం. సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్యలో అనుసంధానంగా ఉండాలనే సీఎం రేవంత్‌రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా పెట్టారు. కళ్యాణ్‌గారు చెప్పాక పక్కంటికి వెళ్లినంత సులభంగా వెళ్లి పేపర్ పట్టుకొని టికెట్ ధరలు పెంచుకొని వస్తున్నారు. అందరం కలిసి ఐక్యంగా ఉండాలనే ఆలోచన మా దగ్గర తక్కువ. ఉత్తరాంధ్రలో మాకు డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు ఉంది, అక్కడ 20 థియేటర్లు ఉన్నాయి. రెండు ప్రభుత్వాలు సినీ పరిశ్రమకు అండగానే ఉన్నాయి.

ఛాంబర్‌లోనే కొట్టుకుంటారు. ఐక్యత లేదు. ఈ ఎపిసోడ్‌తో ఇప్పటికైనా తెర దించుదాం అని దిల్‌రాజు అన్నారు. ఇకపోతే అసలు ఈ వివాదం ఎక్కడ మొదలైంది అనే విషయం మీద ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ అంశం ఎక్కడ మొదలైంది అంటే ఏప్రిల్ 19వ తేదీన ఈస్ట్ గోదావరి డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్స్ అందరూ ఒక మీటింగ్ పెట్టుకున్నారు. అప్పుడు ఆ మీటింగ్ లో ఎగ్జిబిటర్లు వాళ్లకున్న సమస్యలు చెప్పుకొని రెంటల్ విధానాల్లో సినిమాలు ఆడిస్తే మాకు వర్కౌట్ కావడం లేదు కాబట్టి మాకు పర్సంటేజీ విధానం ఉంటే బాగుంటుందని డిస్ట్రిబ్యూటర్లకు చెప్పడం జరిగింది. ఈరోజు ప్రతి సినిమా సంవత్సరంలో 150 సినిమాలు రిలీజ్ అయితే 90 సినిమాలు అందరూ పర్సంటేజ్ విధానంలోనే రిలీజ్ చేస్తున్నారు. కొన్ని సినిమాలు మాత్రమే రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానాల్లో ఆడుతున్నారు. అక్కడే ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈస్ట్ గోదావరిలో డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లు మీటింగ్ పెట్టుకుని వారు ఈ విధానం తీసుకురావాలని కోరడం జరిగింది. అయితే డిస్ట్రిబ్యూటర్లు ఆ విషయాన్ని ఒప్పుకోలేదు. అదే విషయం మా హైదరాబాదులో ఉన్న నిర్మాతల దృష్టికి వచ్చింది. ఏప్రిల్ 26వ తేదీన నిర్మాతల గిల్డ్ మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్ సమయానికి ఒకవేళ జూన్ 1వ తేదీకి వారు కోరుకున్న విధంగా పర్సంటేజీ విధానంలో సినిమాలు ఆడించకపోతే సినిమా థియేటర్లో ఆపాలమే నిర్ణయం తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇది ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు మధ్య ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన సంఘటన.. అది మా గిల్డ్ దృష్టికి వచ్చినప్పుడు గిల్డ్ లో ఉన్న నిర్మాతలు అందరూ అసలు వాళ్ళకి ఎందుకు వర్కౌట్ కావడం లేదు అని ఆలోచించి, ఒక ఆరు నెలలు వారికి అవుతున్న ఖర్చు ఏమిటి వారికి వస్తున్న ఆదాయం ఏమిటి అనే విషయాలు బేరీజు వేసి వారికి ఎందుకు వర్కౌట్ అవడం లేదు అనేది పరిశీలించడం కోసం వారిని స్టేట్‌మెంట్స్ తీసుకురావాలని అడుగుదామనుకున్నాం. వచ్చినప్పుడు డిస్కషన్ లో పెట్టి నిజంగా ఎగ్జిబిటర్లకు సమస్య ఉందా లేదా అనేది పరిశీలించాలి అనుకున్నాం. నిజానికి నేను డిస్ట్రిబ్యూటర్ గా దాదాపు అన్ని ఏరియాలో కవర్ చేస్తున్నాను. ఎగ్జిబిటర్ల కష్టాలు కూడా మాకు తెలుసు. మేము నిర్మాతలుగా లేదా డిస్ట్రిబ్యూటర్లుగా బాగా డబ్బులు వస్తుంటే మొదటి వారం రెంట్ ఇస్తున్నాం రెండోవారం పర్సంటేజీ విధానం ఇస్తున్నాం. ఇది వాళ్లకు నిజంగా ఇబ్బందికరమైన విషయమే. దానికి సొల్యూషన్ మేము చాలా రోజుల నుంచి అనుకుంటు-న్నాం కానీ ఉన్న పరిస్థితుల కారణంగా నిర్మాతలు కూడా హ్యాపీగా లేరు. కాబట్టి ఆ సొల్యూషన్ రావడం లేదు. అని ఆయన అన్నారు.



# కన్నప్పలో ప్రభాస్ పాత్ర అమోఘం

## ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు- చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.



# అంజలి టాలెంట్‌ను గుర్తించని టాలీవుడ్

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ఫ్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు- 'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.



# 28న మిరాయ్ మూవీ టీజర్

హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీ-జర్ రాబోతున్నట్లు- ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటు-ందని టీ-ం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ -ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టు-గా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.




# గ్యాంబ్లర్ టీజర్ విడుదల

సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'యుద్ధం ఎక్కడ మొదలు పెట్టాలో తెలియాలి.. జూదం ఎక్కడ ఆపాలో తెలియాలి' అనే డైలాగుతో ప్రారంభమైన టీజర్ ఆసక్తిగా ఉంది.



## తెలుగు వర్సిటీ కోర్సులకు అడ్మిషన్లు

- నోటిఫికేషన్ విడుదల చేసిన వర్సిటీ



**హైదరాబాద్, మే26( వెలుతురు):**

సురవరరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ- 2025 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్స్ నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రెగ్యులర్ కోర్సుల వివరాలతో ఎంట్రెన్స్ నోటిఫికేషన్ ను సోమవారం రిలీజ్ చేశారు. హైదరాబాద్, వరంగల్ ప్రాంగణాల్లో శిల్పం - చిత్రలేఖనం, డిజైన్, సంగీతం, రంగస్థలం , శాస్త్రీయ నృత్యం (కూచిపూడి, ఆంధ్రనాట్యం), జానపదం, తెలుగు, చరిత్ర-పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిష్యం, యోగా కోర్సులకు ప్రవేశ ప్రకటన జారీ చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు సాధారణ రుసుముతో జూన్ 24 వరకు ఆన్ లైన్ లో అ÷-లపై చేసుకోవచ్చు. ఒక వేళ గడువులోపు పూర్తి చేయని వారు ఆలస్య రుసుముతో జూన్ 30 వరకు అ÷-లపై చేసుకోవచ్చునని అధికారులు సూచించారు. తెలుగు యూనివర్సిటీ అందిస్తున్న వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే అభ్యర్థులు ఏదేని డిగ్రీ, ఎంఏ, పి.జి.డిఎ÷-లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ ప్రోగ్రాం కోర్సుల అర్హత కలిగి ఉండాలి. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.


## ఒంటరి మహిళ దారుణ హత్య

**సంగారెడ్డి, మే26( వెలుతురు):**

సంగారెడ్డిలో దారుణ సంఘటన చోటు-చేసుకుంది. ఓ మహిళను దుండగులు దారుణంగా హత్య చేశారు. జిల్లాలోని న్యాల్‌కల్ మండలం రుక్మాపూర్‌లో నివసిస్తున్న రాణి(48) అనే ఒంటరి మహిళపై కొందరు దుండగులు దాడి చేశారు. ఆమెను సీసాతో పొడిచి చంపారు. అనంతరం ఆమె మీదున్న బంగారం, ఇంట్లోని నగదును తీసుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.

## గోదావరిలో 8మంది యువకుల గల్లంతు

- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు
- ఘటనపై చర్యలకు ఆదేశించిన మంత్రి వాసంశెట్టి



**కోనసీమ, మే26( వెలుతురు):**

కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. ఓ పెళ్లికి హాజరు అయ్యి తిరిగి వెళ్తుండగా.. గోదావరిలో సరదాగా గడపడానికి వెళ్లారు స్నేహితులు.. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన స్నేహితులు.. సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.. మొత్తం 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగగా.. వీరిలో ఎనిమిది మంది గల్లంతు అయ్యారు.. వీరిలో కాకినాడకు చెందిన నలుగురు శేరుల్లంకకు చెందిన మహేష్‌లు ఉన్నారు.. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు..ఎనిమది మంది యువకులు గల్లంతైన ఘటనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .. గల్లంతైన యువకుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అన్నారు.. యువకుల గల్లంతుపై అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.. బాధిత కుటుంబాలకు ధైర్యంగా ఉండాలని అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ ధైర్యం చెప్పారు..

## అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

**హైదరాబద్, మే26( వెలుతురు):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.



# అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట, మే26( వెలుతురు):**



అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జీలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

# కడప మహానాడుకు సర్వం సిద్ధం

- జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం
- తొలిరోజు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం

**కడప, మే26( వెలుతురు):**



రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళి లో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియ జేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు. రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభతో పాటు- పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 102వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించనున్నారు. అనంతరం ఆరు సూత్రాల్లో మూడోదైన 'తెలుగుజాతి- విశ్వఖ్యాతి', నాలుగోదైన 'స్త్రీ శక్తి', ఐదో అంశం 'సామాజిక న్యాయం - పేదల ప్రగతి', చివరిదైన 'అన్నదాతకు అండ'గాపై చర్చించి, తీర్మానాలు చేస్తారు. సాయంత్రం 5.30కు పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణ స్వీకారం, అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. మూడో రోజు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 5 లక్షలమందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తారు. ఇదిలావుంటే ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో మహానాడు పనులకు అంతరాయం ఏర్పడింది. ప్రాంగణమంతా బురదమయంగా మారింది. వేదిక వద్దకు నీరు వచ్చింది. వర్షం ఆగిపోయిన వెంటనే పనులు చేపట్టాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. మహానాడు వేదిక దాదాపు పూర్తయింది. సువిశాల మైదానంలో తొలి రెండురోజులు ప్రతినిధుల సభ, చివరిరోజు బహిరంగ సభ, భోజనశాల, ముఖ్యమంత్రి సభ, ఆయన క్యాంపు కార్యాలయం ఇలా అన్నింటినీ సిద్ధం చేశారు. ప్రతినిధుల సభా వేదికపై దాదాపు 450 మంది కూర్చొనే విధంగా 164 అడుగుల వెడల్పున, 510 అడుగుల పొడవుతో నిర్మించారు. కింద 25వేల మంది కూర్చుని చర్చించేలా ఏర్పాట్లు- చేశారు. ఇప్పటికే పలువురు మంత్రులు కడప చేరుకున్నారు.

# జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్..






**హైదరాబాద్, మే26( వెలుతురు):**

జూన్ 2 నుంచి అన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రానుంది.ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... అన్ని కార్యాలయాల్లోనూ అమలు చేయనున్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ప్రకటించారు.రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం%ా% స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ఇదే అంశంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. స్లాట్ బుకింగ్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు.ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తెలిపారు.ఇప్పటికే అమలులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభించనున్నామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. జూన్ 2 నుంచి అన్ని కార్యాలయాల్లోనూ స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి రావాలని.... ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని మంత్రి పొంగులేటి చెప్పారు. ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చున్నారు. ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్‌లో డిపార్ట్‌మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని తెలిపారు.స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. పని భారం అధికంగా ఉన్న పఠాన్‌చెరువు, యాదగిరిగుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్‌తోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారునిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లోహైదరాబాద్ లోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ లో తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.స్లాట్ బుకింగ్ విధానం ద్వారా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే అవసరం ఉండదు. కేవలం 10 నుంచి 15 నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.స్లాట్ బుకింగ్ చేసుకుంటేనే ఎంపిక చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్ చేస్తారు. స్లాట్ బుకింగ్ చేసుకోకుండా వచ్చే వారి రిజిస్ట్రేషన్లు చేయరు. ఈ విధానంలో రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను అదే రోజు కొనుగోలుదారుకు అందజేస్తారు. నేరుగా registration.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్దేశించిన సమయానికి నేరుగా విచ్చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com